ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -36 పేజీలు - 08 వెల - 06/-

ఆదివారం 18 మే 2025

## పంద్రాగస్ట్ నుంచి మహిళలకు
# ఉచిత బస్సులు

### కర్నూలులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

- పచ్చదనం, పరిశుభ్రత మన బాధ్యత కావాలి
- -175 నియోజకవర్గాల్లో రైతుబజార్ల ఏర్పాటు
- సేంద్రియ కూరగాయలు అమ్మకం కోసం యత్నం
- -కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ ప్రక్రియ
- కర్నూలులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం





**కర్నూలు,మే-17 రిపబ్లిక్ న్యూస్:-**
ఉచిత బస్సుప్రయాణంపై సిఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలందరికీ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలులో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. పరిశుభ్రత మన జీవితంలో భాగస్వామ్యం కావాలన్నరు.

మిగతాది 2లో...



# దౌత్య అస్త్రం

- విదేశాలకు వెళ్లి బ్రీఫింగ్‌చేయనున్న ఏడు ఎంపీల బృందాలు
- పాక్ ఉగ్ర కుట్రలపై ప్రపంచ దేశాలకు వివరించేందుకు ఎంపీల బృందాలు
- పది రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించనున్న ఏడు అఖిలపక్ష బృందాలు
- కేంద్రం ప్రకటించిన టీమ్ లీడర్లలో కాంగ్రెస్ నుంచి శశిథరూర్

**దిల్లీ మే-17 రిపబ్లిక్ న్యూస్:-**
ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ వైఖరిని ప్రపంచ దేశాల దృష్టికి తీసుకెళ్లేందుకు భారత ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, వివిధ దేశాలకు పార్లమెంటు సభ్యులతో కూడిన ప్రతినిధి బృందాలను పంపాలని నిర్ణయించింది. ఈ బృందాలు పాకిస్థాన్ ఉగ్ర కుట్రలను, వాటిని ఎదుర్కోవడానికి భారత్ తీసుకుంటున్న చర్యలను అంతర్జాతీయ సమాజానికి వివరించనున్నాయి.
పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఏడు అఖిలపక్ష ప్రతినిధి బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు పార్లమెంటు సభ్యుల పేర్లను ఈరోజు కేంద్రం అధికారికంగా ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్‌తో పాటు, రవిశంకర్ ప్రసాద్ (బీజేపీ), బైజయంత్ పాండా (బీజేపీ), సంజయ్ కుమార్ ఝా (జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ - ఎస్పీ), శ్రీకాంత్ షిండే (శివసేన) ఈ జాబితాలో ఉన్నారు.

మిగతాది 2లో...

## ఈ నెల 20 వరకు రిమాండ్

- మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం
- ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డికి జూన్ 20 వరకు జ్యుడీషియల్ కస్టడీ
- విజయవాడ ఏసీబీ కోర్టు కీలక ఆదేశాలు
- ఈ కేసులో ఇప్పటికే ఏడుగురిని అరెస్ట్ చేసిన సిఐడీ



2లో

# మహిళలే దేశానికి ఆదర్శం

### వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సిఎం రేవంత్

- అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం
- కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం



**హైదరాబాద్,మే-17 రిపబ్లిక్ న్యూస్:-**మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు.

మిగతాది 2లో...

## పాక్‌కు గూఢచర్యం
### : ట్రావెల్ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్



2లో

- భారత సైనిక రహస్యాలు చేరవేసినట్లు ఆరోపణ
- గతేడాది పాక్ హైకమిషన్ ఇఫ్తార్ విందు వీడియో వైరల్
- పాక్ వీసా కోసం అధికారులను కోరిన వైనం
- పాక్ అధికారితో సన్నిహిత సంబంధాలు
- పాక్ వెళ్లి నిఘా అధికారులను కలిసినట్లు ఒప్పుకోలు



# నేడే పీఎస్‌ఎల్వీ-సీ 61 రాకెట్ ప్రయోగం

- పీఎస్ఎల్వీ శిఖరభాగంలో సిద్ధంగా రీశాట్-1బీ ఉపగ్రహం
- ప్రయోగ వేదిక పై పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్

2లో

## దాడి గురించి పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇవ్వడం నేరం

### : జైశంకర్ వీడియోతో రాహుల్ గాంధీ ట్వీట్

- ఆపరేషన్ సిందూర్: కేంద్రంపై రాహుల్ గాంధీ విమర్శలు
- పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇవ్వడం నేరమన్న రాహుల్
- జైశంకర్ వ్యాఖ్యల వీడియోను ప్రస్తావించిన కాంగ్రెస్ నేత
- రాహుల్ ఆరోపణలను ఖండించిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో
- జైశంకర్ అలా అనలేదని, తప్పుగా ఉటంకించారని పీఐబీ స్పష్టీకరణ





## ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన మంత్రి నారా లోకేశ్...

- ఇటీవల అమరావతి వచ్చిన ప్రధాని మోదీ
- ఢిల్లీ వచ్చి నన్ను ఎందుకు కలవడంలేదు అంటూ లోకేశ్ పై చిరుకోపం
- కుటుంబ సమేతంగా వెళ్లి మోదీని కలిసిన లోకేశ్

**దిల్లీ మే-17 రిపబ్లిక్ న్యూస్:-**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, దిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీకి ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

మిగతాది 2లో...

# పంద్రాగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్సులు



(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రైతుబజార్లను 1999లో తానే ఏర్పాటు చేశాను. రైతులకు గిట్టుబాటుధర రావాలి.. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందజేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేశామని అన్నారు. మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు, వినియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. మరిన్ని రైతు బజార్లను ఏర్పాటుచేస్తామని అన్నారు. కర్నూలు సి క్యాంప్ రైతు బజారును రూ.6 కోట్లతో ఆదర్శ రైతుబజారుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా సి క్యాంప్ రైతుబజార్‌లో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియను పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతు బజార్లకు సేంద్రియసాగులో పండించిన కూరగాయలు వచ్చేలా చూస్తామని చెప్పారు. ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం.. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా డేను నెలరోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం అని బాబు అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరుతున్నా. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తాం. నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య రక్షణకు ఇదొక్కటే మార్గమని అన్నారు. ప్రపంచంలో ఏ వస్తువూ వృథా కాదు.. అన్నీ ఏదో ఒక రూపంలో ఉపయోగపడతాయి. తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలని అన్నారు. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించానని అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు.. చెత్త




నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం.. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వెల్లడించారు. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు- చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే.. వాటిని మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల మీద కాగితం కనిపించదు.. అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చైతన్యం రావాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, జిల్లా కలెక్టర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కర్నూలు చేరుకున్న సీఎం చంద్రబాబుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రులు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.

# దాడి గురించి పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇవ్వడం నేరం

## : జైశంకర్ వీడియోతో రాహుల్ గాంధీ ట్వీట్

**ఢిల్లీ మే-17 రిపబ్లిక్ న్యూస్:-**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శనివారం కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రవాద స్థావరాలపై దాడికి ముందు పాకిస్థాన్‌కు సమాచారం అందించడం నేరమని ఆయన ఆరోపించారు. ఈ చర్యకు ఎవరు అధికారం ఇచ్చారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, భారత ప్రభుత్వం పాకిస్థాన్‌కు ఈ చర్య గురించి తెలియజేసిందని బహిరంగంగా అంగీకరించారని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల భారత వైమానిక దళం ఎన్ని విమానాలను నష్టపోయిందో అని ఆయన నిలదీశారు. "మన దాడి ప్రారంభంలోనే పాకిస్థాన్‌కు సమాచారం ఇవ్వడం ఒక నేరం. కేంద్ర ప్రభుత్వం అలా చేసిందని విదేశాంగ మంత్రి బహిరంగంగానే ఒప్పుకున్నారు. దీనికి ఎవరు అధికారం ఇచ్చారు? దీని ఫలితంగా మన వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయింది?" అని రాహుల్ గాంధీ తన పోస్టులో ప్రశ్నించారు.

ఈ పోస్టుతో పాటు, జైశంకర్‌కు సంబంధించిన ఒక పాత వీడియోను కూడా రాహుల్ గాంధీ పంచుకున్నారు. ఆ వీడియోలో జైశంకర్, "ఆపరేషన్ ప్రారంభంలోనే మేం పాకిస్థాన్‌కు ఒక సందేశం పంపాం, 'మేము ఉగ్రవాద స్థావరాలపై దాడి చేస్తున్నాం, మీ సైన్యంపై కాదు' అని చెప్పాం. కాబట్టి ఈ ప్రక్రియలో జోక్యం చేసుకోకుండా దూరంగా ఉండే అవకాశం సైన్యానికి ఉంది. వాళ్లు ఆ మంచి సూచనను పట్టించుకోలేదు" అని చెప్పినట్లుగా ఉంది. అయితే, ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత్ పాకిస్థాన్‌కు సమాచారం ఇచ్చిందని జైశంకర్ చెప్పారన్న వాదనలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) తోసిపుచ్చింది. పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో చేసిన ఒక పోస్టులో, మంత్రి అలాంటి వ్యాఖ్యలు చేయలేదని, ఆయన మాటలను తప్పుగా ఉటంకిస్తున్నారని స్పష్టం చేసింది.

# దౌత్య అస్త్రం

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఎంపీల నేతృత్వంలోని ఏడు బృందాలు, మే 22న విదేశీ పర్యటనకు బయలుదేరి, పది రోజుల వ్యవధిలో ఐదు దేశాలను సందర్శించనున్నాయి. జూన్ మొదటి వారంలో ఈ బృందాలు తిరిగి వస్తాయని సమాచారం. ఈ పర్యటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో సంప్రదింపులు జరిపిన అనంతరమే సభ్యులను ఎంపిక చేసింది.

ఈ ప్రతినిధి బృందాలు ప్రధానంగా ఐదు కీలక అంశాలను ప్రపంచ దేశాలకు వివరించనున్నాయి:

1. "ఆపరేషన్ సిందూర్" చేపట్టడానికి దారితీసిన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు.
2. పాకిస్థాన్ బెదిరింపులకు ప్రతిగా భారత్ "ఆపరేషన్ సిందూర్"ను ఎలా సమర్థవంతంగా నిర్వహించిందో తెలియజేయడం.
3. భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే కఠిన చర్యలపై స్పష్టత ఇవ్వడం.
4. "ఆపరేషన్ సిందూర్" సమయంలో కేవలం ఉగ్రవాద స్థావరాలనే లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని, సాధారణ పౌరులకు ఎలాంటి హాని జరగలేదని స్పష్టం చేయడం.
5. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడంలో పాకిస్థాన్ దీర్ఘకాలంగా అనుసరిస్తున్న విధానాన్ని, దాని వల్ల ప్రపంచ దేశాలకు పొంచి ఉన్న ముప్పును ఆధారాలతో సహా వివరించడం.

# ఈ నెల 20 వరకు రిమాండ్

## ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డికి జూన్ 20 వరకు జ్యుడీషియల్ కస్టడీ

**మే-17 రిపబ్లిక్ న్యూస్:-**

ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో)లో పనిచేసిన ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలకు విజయవాడలోని ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఈ కేసులో ఏ31 నిందితుడిగా ఉన్న సీఎంవో మాజీ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి, ఏ32 నిందితుడిగా ఉన్న మాజీ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిలకు ఈ నెల 20వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం రాత్రి సీఐడీ అధికారులు వీరిద్దరినీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అరెస్టు అనంతరం వారిని నేడు ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, నిందితులిద్దరికీ రిమాండ్ విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు వారిని విజయవాడ జిల్లా జైలుకు తరలించనున్నారు.

ఈ మద్యం కుంభకోణం కేసులో రాష్ట్ర నేరపరిశోధన విభాగం (సీఐడీ) దర్యాప్తు ముమ్మరంగా కొనసాగిస్తోంది. ఇప్పటివరకు మొత్తం ఏడుగురు వ్యక్తులను సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. గతంలో రాజ్ కసిరెడ్డి, చాణక్య, సజ్జల శ్రీధర్‌రెడ్డి, దిలీప్, గోవిందప్ప బాలాజీలను అరెస్టు చేయగా, తాజాగా ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిల అరెస్టుతో ఈ సంఖ్య ఏడుకు చేరింది. ఈ కేసు దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు, ఈ కుంభకోణంలో ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలు అత్యంత కీలకమైన పాత్ర పోషించినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. వారి పాత్రపై మరింత లోతుగా విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది.

# మహిళలే దేశానికి ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన మంత్రి నారా లోకేశ్...

(మొదటి పేజీ తరువాయి)



శనివారం సాయంత్రం నారా లోకేశ్ తన కుటుంబ సభ్యులతో కలిసి దేశ రాజధాని దిల్లీకి చేరుకున్నారు. అనంతరం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశం ప్రధానమంత్రి ఆహ్వానం మేరకే జరిగినట్లు తెలుస్తోంది. కొద్ది రోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతిలో పర్యటించిన విషయం విదితమే. ఆ పర్యటన సందర్భంగా, నారా లోకేశ్‌ను దిల్లీ వచ్చి తనను కలవాల్సిందిగా ప్రధాని సూచించారు. ఈ నేపథ్యంలోనే, లోకేశ్ ఇవాళ తన కుటుంబ సభ్యులతో కలిసి దిల్లీ వెళ్లి ప్రధాని మోదీని కలిశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, లోకేశ్ దంపతుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుమారుడు, చిన్నారి దేవాన్ష్‌ను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ముచ్చటించారు. కుటుంబపరమైన విషయాలతో పాటు, ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలు కూడా వీరిరువురి మధ్య చర్చకు వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# అరెస్ట్‌ల వెనక కుట్ర కోణం

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

## మాజీమంత్రి అంబటి రాంబాబు హెచ్చరిక



**గుంటూరు, మే-17 రిపబ్లిక్ న్యూస్:-**ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది.. అక్రమ అరెస్టులకు అదరం, బెదరం అని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.. శనివారం గుంటూరులో మీడియాతో మాట్లాడిన ఆయన.. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుంది.. కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదు అని దుయ్యబట్టారు.. రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిని అరెస్ట్ చేశారన్న ఆయన.. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి జగన్ ను అక్రమ కేసులతో జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం అన్నారు.. ఏపీ స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైసీపీ నేతలను, వైసీపీ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు అంబటి రాంబాబు.. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు.. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుందని వ్యాఖ్యానించారు.. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు.. అందుకే ఈ అక్రమ అరెస్ట్‌లు అంటూ ఆరోపణలు గుప్పించారు.

# సైనికులకు సెల్యూట్

## తిరంగా ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య

**హైదరాబాద్, మే-17 రిపబ్లిక్ న్యూస్:-**పాక్, పీవోకేలోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం హైదరాబాద్‌లో తిరంగా యాత్ర చేపట్టింది. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీకి హాజరైన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. మనది శాంతి కోరుకునే దేశమని.. భారత్ ఎప్పుడూ ఏ దేశం మీద ముందుగా దాడి చేయలేదని అన్నారు. పాక్‌తో ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ ప్రదర్శించిన సమయస్ఫూర్తిని మెచ్చుకోవాలన్నారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రజలు కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా ఉండాలని కోరారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు

# పాక్‌కు గూఢచర్యం: ట్రావెల్ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్

**ఢిల్లీ మే-17 రిపబ్లిక్ న్యూస్:-**

భారత సైనిక రహస్యాలను పాకిస్థాన్‌కు చేరవేసిందన్న తీవ్ర ఆరోపణలపై ప్రముఖ ట్రావెల్ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను అధికారులు అరెస్ట్ చేయడం తెలిసిందే. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానల్ నడుపుతున్న 33 ఏళ్ల జ్యోతి, గతంలో పాకిస్థాన్ హైకమిషన్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై, ఆ దేశంపై అమితమైన ఆసక్తిని కనబరిచిన వీడియో ఇప్పుడు కీలకంగా మారింది. ఆ వీడియోలోని సాక్ష్యాధారాలే ఈ కేసులో ఆమె మెడకు చుట్టుకున్నాయి. తాజాగా హిసార్‌లో ఆమెను అదుపులోకి తీసుకున్న అధికారులు, ఐదు రోజుల పోలీస్ కస్టడీకి తరలించారు.

ఇఫ్తార్ విందులో పాక్ అధికారికి ఆత్మీయ పలకరింపు

గతేడాది మార్చి 30న జ్యోతి మల్హోత్రా తన యూట్యూబ్ ఛానల్‌లో ఓ వీడియో పోస్ట్ చేశారు. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఇచ్చిన ఇఫ్తార్ విందుకు తాను ఆహ్వానితురాలిగా వెళ్లినట్లు ఆ వీడియోలో ఆమె తెలిపారు. హైకమిషన్ ప్రాంగణంలోకి అడుగుపెడుతూ, అక్కడి అలంకరణను "అద్భుతం" అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. ఈ వీడియోలో, గతంలో గూఢచర్యం ఆరోపణలపై భారత్ నుంచి బహిష్కరణకు గురైన పాకిస్థాన్ హైకమిషన్ అధికారి ఎహసాన్-ఉర్-రహీమ్ అలియాస్ డానిష్‌ను ఆమె ఆప్యాయంగా పలకరించడం స్పష్టంగా కనిపిస్తుంది. వారి సంభాషణను బట్టి వారి మధ్య ముందునుంచే మంచి పరిచయం ఉన్నట్లు తెలుస్తోంది. రహీమ్ కూడా జ్యోతిని అక్కడున్న ఇతర అధికారులకు 'ట్రావెల్ విత్ జో' యూట్యూబ్ ఛానల్ నిర్వాహకురాలిగా పరిచయం చేశారు.

హైకమిషన్‌లోని వాతావరణం గురించి తన వీక్షకులకు వివరిస్తూ, జ్యోతి హిందీ, ఇంగ్లీష్ కలగలిపి, "నేను మాటల్లో చెప్పలేనంతగా ముగ్ధురాలినయ్యాను. చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఎంతగానో ఆశ్చర్యపోయాను" అని వ్యాఖ్యానించారు. రహీమ్, జ్యోతిని తన భార్యకు పరిచయం చేయగా, వారు పరస్పరం పలకరించుకున్నారు. అనంతరం రహీమ్, మార్చి 23న జరుపుకునే పాకిస్థాన్ దినోత్సవం గురించి జ్యోతికి వివరించారు. "ఇంత గొప్ప స్వాగతం, ఏర్పాట్లు చూసి చాలా సంతోషంగా ఉంది" అని జ్యోతి చెప్పగా, "పాకిస్థానీయులు ఇంతే" అని రహీమ్ బదులిచ్చారు. ఈ క్రమంలో జ్యోతి, రహీమ్ దంపతులను హర్యానాలోని హిసార్‌లో ఉన్న తమ గ్రామానికి ఆహ్వానిస్తూ, "మా ఊరి ఆతిథ్యం చూడండి, చాలా బాగుంటుంది" అని అన్నారు. అంతటితో ఆగకుండా, విందులో పాల్గొన్న పలువురిని "మీరు పాకిస్థాన్ వెళ్లారా?" అని అడుగుతూ, వారు అవునని చెప్పినప్పుడల్లా "నేను కూడా వెళ్లాలనుకుంటున్నాను" అంటూ తన కోరికను వెలిబుచ్చారు. మరో యూట్యూబర్‌తో, "ఆశాజనకంగా నాకు వీసా వస్తుంది, మనం కలిసి వెళ్దాం" అని అన్నారు. అక్కడే ఉన్న కొంతమంది చైనా అధికారులను కూడా కలిసి, "నాకు వీసా ఇవ్వండి!" అంటూ చైనా వీసా కోసం కూడా అభ్యర్థించడం గమనార్హం.

# నేడే పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ ప్రయోగం

**సూళ్లూరుపేట, మే-17 రిపబ్లిక్ న్యూస్:-**

పీఎస్ఎల్వీ-సీ 61 ప్రయోగ సన్నాహాలు శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో పూర్తయ్యాయి. శాస్త్రవేత్తలతో షార్ సందడిగా మారింది. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక మీద రాకెట్ నింగిలోకి ఎగిరేందుకు సిద్ధంగా ఉంది. అంతకుమునుపు పీఎస్ఎల్వీ ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ ఫెసిలిటీ (పీఐఎఫ్)లో రాకెట్ నాలుగు దశల అనుసంధాన పనులు పూర్తిచేసి ప్రయోగ వేదిక వద్దకు తరలించి రీశాట్-1బీ ఉపగ్రహాన్ని అనుసంధానం చేశారు. శనివారం ఉదయం 7:59 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ ఆదివారం ఉదయం వరకు 22 గంటలపాటు కొనసాగనుంది. కౌంట్‌డౌన్ సమయంలోనే రాకెట్‌లోని రెండు, నాలుగు దశల్లో ద్రవ ఇంధనాన్ని నింపే ప్రక్రియను శాస్త్రవేత్తలు పూర్తి చేశారు. ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ శుక్రవారం రాత్రి షార్‌కు చేరుకొని ప్రయోగ ఏర్పాట్లో నిగమ్నమై ఉన్నారు. ప్రయోగ నేపథ్యంలో షార్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు. సముద్ర మర్గాన కూడా జల్లెడపట్టి గాలిస్తున్నారు. పీఎస్ఎల్వీ ప్రయోగాల్లో ఇది 63వ ప్రయోగం కాగా షార్ నుంచి 101 ప్రయోగం కావడం విశేషం. 18 నిమిషాల్లో నిర్ణీత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని రాకెట్ చేరవేస్తుంది.

నాలుగు దశల్లో ..

139 టన్నుల ఘన ఇంధనం గల మొదట దశ భూమికి 69 కి.మీ ఎత్తులోకి 111.64 సెకన్లకు పూర్తవుతుంది. 41 టన్నుల ద్రవ ఇంధనం గల రెండోదశ 264.34 సెకన్లకు 231 కి.మీ ఎత్తులోకి ఉపగ్రహాన్ని తీసుకువెళ్తుంది. మూడో దశలో 7.65



టన్నుల ఘన ఇంధనం ఉంటుంది. 493 సెకన్లకు 443 కి.మీ ఎత్తులోకి శిఖరభాగాన్ని చేరుస్తుంది. 2.5 టన్నుల ద్రవ ఇంధనం గల నాలుగో దశ 503.40 సెకన్లకు ప్రారంభమై 1012.24 సెకన్లకు 533 కి.మీ ఎత్తులోకి చేరుతుంది. 1059.24 సెకన్లకు 530 కి.మీ ఎత్తులో నిర్ణీత కక్ష్యలోకి రీశాట్-1బీ ఉపగ్రహాన్ని చేరవేస్తుంది. ఉపగ్రహం కక్ష్యలోకి చేరిన వెంటనే భూ కేంద్రాలకు సంకేతాలు అందుతాయి.

# గ్రామీణ ప్రాంత యువకులకు ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ లో ఉచిత శిక్షణ

## డైరెక్టర్ : కె.పుష్పక్.

**కర్నూలు ప్రతినిధి మే 17 (రిపబ్లిక్ న్యూస్)**




కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ద్వారా కర్నూల్ జిల్లా మరియు నంద్యాలజిల్లా కు చెందిన గ్రామీణ ప్రాంత యువకులకు ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీలో 10.06.2025 నుండి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ కె.పుష్పక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు అర్హతలు వయస్సు 18 సం నుండి 45 సం లోపు ఉండి, విద్యా అర్హత: %SSC% పాసైన అభ్యర్థులు అర్హులు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం మరియు హాస్టల్ వసతి కల్పించబడునని సంస్థ డైరెక్టర్ తెలిపారు. ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలనుకునే ఆసక్తి గల అభ్యర్థులు ఆరు ఫొటోలు, రేషన్ కార్డు, ఆధార్, బ్యాంక్ ఖాతా మరియు విద్యార్హత జిరాక్స్ కాపీలు తీసుకుని సంస్థ యందు దరఖాస్తు చేసుకోవలెయును. మా సంస్థ అడ్రస్: కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ, కర్నూలు లోని బి.తాండ్రపాడు దగ్గర, %D.R.D.A% భవనం పక్కన, కర్నూలు వివరాలకు : 6304491236. నంబర్ లో సంప్రదించగలరు

# మన దేశ సైనికులకు సఫీభావంగా ర్యాలీ

**మంత్రాలయం మే18(రిపబ్లిక్ న్యూస్):-**



మంత్రాలయం నియోజకవర్గ కూటమి నాయకులకు కార్యకర్తలకు తెలపగా 18వ తేది ఆదివారం సాయంత్రం 4 గంటలకు మన దేశ సరిహద్దుల్లో కంటికి రెప్పలా కాస్తూ వాళ్ల ప్రాణాలను పణంగా పెట్టి మనల్ని మన దేశాన్ని రక్షిస్తున్నటువంటి సైనికులకు సంఘీభావంగా ఆంధ్రప్రదేశ్ ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కోసిగి టౌన్ లోని మార్కండేయ గుడి దగ్గర నుండి వాల్మీకి సర్కిల్ వరకు ర్యాలీ జరుతున్నది.కావున నాలుగు మండలాల కూటమి నాయకులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు, ఎన్టీఆర్,బాలకృష్ణ పవన్ కళ్యాణ్ అభిమానులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని జయప్రదం చేయండి.

# కౌతాళం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**మంత్రాలయం మే18(రిపబ్లిక్ న్యూస్):-**




గ్రామ పరిశుభ్రత కోసం మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ ఎంపీడీవో విజయ శేఖర్ రావు,సర్పంచ్ పాల్ దినకర్ ,ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయం,సిబ్బంది పాల్గొన్నారు.అలాగే కౌతళం మండలం కౌతళం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కౌతాళం ఎంపీడీవో విజయ శేఖర్ రావు,డిప్యూటీ ఎంపీడీవో జీ .ప్రకాశమ్ ఆధ్వర్యంలో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రతి నెల మూడో శనివారం జరిగే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం కోసం మంచి ఆరోగ్యం కోసం మన గ్రామాన్ని మన చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి చెత్త,పొడి చెత్త,ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు వేరు డస్ట్ బీన్ చెత్త బండికి అందించాలని ప్రతి ఒక్కరూ గ్రామ పరిశుభ్రతకు పాటుపడాలని ప్రజలకు తెలియజేసి వారితో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ కౌతాలం ప్రతిజ్ఞ చేయించారు. అలాగే చలివేంద్ర%శీ% కూడా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి...

### 2019 ఫిబ్రవరి 21న లో గుండ్రేవుల రిజర్వాయర్,వేదవతి ప్రాజెక్టు,RDS కుడికాలువకు నిధులు కేటాయించినట్లు జీ.వో.154 ఇచ్చి కోడుమూరు లో శంకుస్థాపన చేసింది మర్చిపోయారా...సీ.ఎం

### వినతిపత్రం ఇవ్వడానికి పోతే అరెస్టు చేస్తారా. -బి.గిడ్డయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి

**కర్నూలు ప్రతినిధి మే 17 (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కర్నూలు నగరంలో పర్యటన సందర్భంగా జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ప్రాజెక్టు,ఆర్డీఎస్ కుడి కాలువకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని,హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా 106 చెరువుల నింపాలని కర్నూలు నగరంలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి గృహాలు నిర్మించాలని,టిడ్కో గృహాలను లబ్ధిదారులకు తక్షణమే అందజేయాలని, జిల్లా సమగ్రాభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడానికి పోయిన సిపిఐ ప్రతినిధి బృందం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప,పార్టీ నగర సహాయ కార్యదర్శులు %జ%.మహేష్,%ణ%. శ్రీనివాసరావు, పార్టీ నాయకులు బాబయ్య, బీ.బీ.రాముడు,అశోక్ తదితరులను పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి అరెస్టు చేసి ఉలిందకొండ పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం దారుణమని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య తీవ్రంగా ఖండించారు.ఆయన పోలీసుల తీరును తప్పు పడుతూ,అర్జీ ఇవ్వడానికి పోతే అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల సమయంలో ప్రచార సభల్లో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే కర్నూలు జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల వేదవతి,ఆర్డీఎస్ కుడికాలువ,గుండ్రేవుల రిజర్వాయర్,గురు రాఘవేంద్ర ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేస్తామని ఎన్నికల సభలలో చెప్పి ఓట్లు వేయించు కున్నారని అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఈ ప్రాజెక్టులకు ఏమాత్రం నిధులు కేటాయించకుండా గుండు గుండు సున్నా చుట్టి నిర్లక్ష్యం చేయడం చాలా బాధాకరమనీ,రాష్ట్రంలో సోషియో ఎకనామిక్ సర్వేలో రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా పూర్తిగా వెనుకబడిన జిల్లాగా పేదరికంలో అట్టడుగున చివరి స్థానంలో ఉన్నట్లు తేలిందని జిల్లాలో పశ్చిమ ప్రాంతం పూర్తిగా వెనుకబాటుకు గురవుతూ త్రాగడానికి సైతం నీళ్లు దొరకక ప్రజలు అలమటిస్తున్నారని, పనులు లేక సుదూర ప్రాంతాలకు వలస పోయి దుర్భర జీవితం గడుపుతున్నారని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు 200 రోజులకు పని దినాలు పెంచాలని, రోజుకు 700 రూపాయలు కూలీ ఇవ్వాలని జిల్లా సమస్యలపై వినతిపత్రం ఇస్తే తప్పేంటని ఆయన జిల్లా పోలీసు అధికారులను నిలదీశారు.2018 సంవత్సరం జనవరి నెలలో చంద్రబాబు నాయుడు గారు గుండ్రేవుల రిజర్వాయర్,వేదవతి ప్రాజెక్టు, ఆర్డిఎస్ కుడికాలువకు నిధులు కేటాయించినట్లు %+.ా%.ఇచ్చి కోడుమూరు దగ్గర శంకుస్థాపన చేసింది మర్చిపోయారా అని నిలదీశారు.ఈ ప్రాజెక్టులకు ప్రభుత్వం బడ్జెట్లో ఎటువంటి నిధులు కేటాయింపులు చేయకుండా జిల్లా ప్రజలను దగా చేస్తున్నదని ఆయన విమర్శించారు.పోలీసుల తీరులో మార్పు రావడంలేదని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, వెంటనే అరెస్టు చేసిన సిపిఐ నాయకులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టులను అన్ని పార్టీలు,ప్రజాతంత్ర వాదులు, మేధావులు అందరూ ఖండించాలని తెలిపారు

### యన్ హెచ్ 340సి హైవే రోడ్డుకు పాములపాడు నుండి చెలిమిల్లకు వెళ్లే రాస్తా దగ్గర

# అండర్ బ్రిడ్జికి ఇరువైపులా సర్వీస్ రోడ్డును వెంటనే వేయాలి

### :-లబ్బి.వెంకటస్వామి (నందికొట్కూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే)

**పాములపాడు మే-17 రిపబ్లిక్ న్యూస్:-**



మండల కేంద్రమైన పాములపాడు శివారు మీదుగా జాతీయ రహదారి-340సి నిర్మాణ పనులు జరుగుతున్న చెలిమిళ్ళ వెళ్లే దారిలో ఉన్న అండర్ బ్రిడ్జి దగ్గర జరుగుతున్న పనులను నందికొట్కూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి, మండల కో ఆప్టేడ్ మెంబర్ సయ్యద్.ముర్తుజాఅలి, మరియు వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి శనివారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి. వెంకటస్వామి మాట్లాడుతూ అయితే ఈ ఎన్ హెచ్ 340సి నేషనల్ హైవే రోడ్డుకు పాములపాడు నుంచి కొత్తపల్లి మండలంలోని 26 గ్రామాలకు ఈ రహదారి అనుసంధానంగా ఉందన్నారు. అలాగే కొత్తపల్లి మండలంలో రాష్ట్రంలోనే ఏకైక చదువుల తల్లి క్షేత్రమైన "కొలనుభారతి అమ్మవారు", సప్తనదుల సంగమేశ్వర క్షేత్రం ఉండటంతో కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి మరియు కర్నూలు, ఆదోని, ఆలూరు తదితర ప్రాంతాల నుంచి భక్తులు పాములపాడు మీదుగా కొత్తపల్లి మండలానికి రాకపోకలు కొనసాగిస్తున్నారు. కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాలను కనెక్టివిటీ చేస్తూ ఎంతో బృహత్తరంగా నిర్మిస్తున్న ఎన్ హెచ్-340సి రహదారి నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే లబ్బి. వెంకటస్వామి, మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్.ముర్తుజాఅలి, మరియు వైసిపి నాయకులతో కలిసి పర్యవేక్షించారు. పాములపాడు గ్రామ ప్రజల అభీష్టం మేరకు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, శ్రీ శక్తి భవనం, తహాశీల్దార్ కార్యాలయం, గ్రామ సచివాలయం,హౌసింగ్ కార్యాలయం, భారత్ గ్యాస్ గోడౌన్ లకు అధికారులు,ప్రజలు వెళ్లడానికి ఎన్ హెచ్-340సి రహదారికి అనుసంధానంగా ఇరువైపులా సర్వీసు రోడ్డు నిర్మాణం, గ్రామంలోకి వెళ్ళేందుకు సైడ్ రోడ్ ను కూడా వేయాలన్నారు. పాములపాడు మండలంలోని, కొత్తపల్లి మండలంలోని గ్రామాల ప్రజల, పర్యాటకుల విన్నపాన్ని పరిగణలోకి తీసుకొనిపై సమస్యలపై పునరాలోచించాలని నేషనల్ హైవే అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, గ్రామాల ప్రజలకు న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నానన్నారు. ఆ దిశగా ఉన్నతాధికారులు స్పందించి, ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఇస్కాల శేషు, తెలుగు స్వాములు, అలీ, వి.రంజిత్, తదితర నియోజవర్గ, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సంబరంగా జేఎన్టీయూ 14వ స్నాతకోత్సవం

**కులపతి హెూదాలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్**

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూx%)కి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి**

**విద్యార్థులు సమాజం, ప్రకృతి పట్ల బాధ్యతను విస్మరించరాదు**

**వ్యక్తిగత లాభం కోసం కాకుండా సమాజోద్ధరణకై విద్యను ఉపయోగించాలి**

**ఆవిష్కరణ ఫలాలు అట్టడుగు స్థాయి వరకు చేరాలి**

**రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్**







**అనంతపురం, మే 17 (రిపబ్లిక్ న్యూస్) ::**

అనంతపురం నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూ)లో శనివారం 14వ స్నాతకోత్సవం కార్యక్రమం సంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కులపతి హెూదాలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. ముందుగా జేఎన్టీయూ ఆర్డర్ కు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ కు జేఎన్టీయూ వైస్ ఛాన్సర్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లు, యూనివర్సిటీ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. తదనంతరం ఆడిటోరియంలో 14వ స్నాతకోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ ప్రొ.హెచ్.సుదర్శనరావు జేఎన్టీయూ ప్రగతి నివేదికను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఐఐటి కాన్పూర్ సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ ప్రొ.ఎంఆర్. మాధవ్ (రిటైర్డ్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ సెక్రెటరీ డా.ఎం.జవహర్ లాల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ లారెన్స్ ల్యాబ్స్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.సత్యనారాయణ చావకు గౌరవ డాక్టరేట్ ను రాష్ట్ర గవర్నర్ ప్రధానం చేశారు. అనంతరం 41 మందికి బంగారు పథకాలను గవర్నర్ అందజేశారు. అందులో పూజిత్ కుమార్ రెడ్డి అత్యధికంగా ఆరు బంగారు పథకాలు, విద్యార్థిని సుప్రజా నాలుగు బంగారు పతకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూ) 14వ స్నాతకోత్సవాన్ని జరుగుకుంటున్న శుభసందర్భములో, విజ్ఞానం, ఆవిష్కరణల సాధనలో అతిముఖ్యమైన, మనమంతా గర్వించదగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా సంతోషంగా ఉంది. జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ - అనంతపురం ఛాన్సలర్గా, వర్ధమాన ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, భావి పారిశ్రామికవేత్తలు, నాయకులతో కూడిన ఈ సభను ఉద్దేశించి మీ ముందు నిలబడి ప్రసంగించడం గర్వంగా భావిస్తున్నాను. నేటి స్నాతకోత్సవం అకడమిక్ విజయాన్ని సాధించడానికి విద్యార్థులు చేస్తున్న ప్రయత్నాలకు నివాళి. శాస్త్రీయ సాంకేతిక సవాళ్లను కొనసాగించే మీ సామర్థ్యం మీ మానసిక సామర్థ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా జ్ఞాన సముపార్జన మరియు అభివృద్ధికి దోహదపడింది. మీ విజయాలు, మీ స్వంత సామర్థ్యాలను మాత్రమే కాకుండా, సహాయక తల్లిదండ్రులు, సలహాదారులు మరియు స్నేహితుల ప్రభావాన్ని కూడా ప్రతిబింబిస్తాయి.స్వర్ణ ఆంధ్ర 2047 అనేది వికసిత్ భారత్ యొక్క జాతీయ మిషన్ను పూర్తి చేసే రాష్ట్ర స్వంత విజన్. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా పెట్టుబడులకు ప్రాధాన్యతనిచ్చే గమ్యస్థానంగా భావించే భావనను సాధించడానికి ఆంధ్రప్రదేశ్ యొక్క రోడ్మ్యాప్,. స్వర్ణ ఆంధ్రలో విద్య ఒక ప్రధాన స్తంభం, నైపుణ్యాభివృద్ధి కళాశాలలు, ఎక్సలెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో విశ్వవిద్యాలయ స్థాయిలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో పెట్టుబడులు పెట్టబడుతున్నాయి.స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్, గ్రామీణ వెనుకబడిన ప్రాంతాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడాన్ని నిర్ధారిస్తూ, సమ్మిళిత అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. పునరుత్పాదక ఇంధన పార్కులు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ క్లస్టర్లు, సహజ వనరుల పరిరక్షణ వంటి గ్రీన్ ఎకానమీ చొరవలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. ఈ చొరవల ద్వారా, ఆంధ్రప్రదేశ్ ప్రపంచ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో (ఎస్ డి జి లు) తనను తాను సమలేఖనం చేసుకుంటూ, వృద్ధి సమానంగా పర్యావరణ అనుకూలంగా ఉండేలా చూసుకుంటోంది. స్వర్ణ ఆంధ్ర 2047 అనేది ఒక స్థిరమైన, సంపన్నమైన మరియు ప్రగతిశీల రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రజా-కేంద్రీకృత దృష్టి పెడుతున్నాయి.ప్రియమైన విద్యార్థులారా, మనం ఇప్పుడు అల్, మెషిన్ లెర్నింగ్ ఆటోమేషన్ ద్వారా నడిచే నాల్గవ పారిశ్రామిక విప్లవంలో ఉన్నాము. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పురోగతికి అనుగుణంగా ఉండటానికి, విద్యార్థులు సంబంధిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలి.తాజా పరిణామాల గురించి తెలుసుకోవడం, ఆల్-పవర్డ్ లెర్నింగ్ టూల్స్ను స్వీకరించడం. అందువల్ల, నిరంతర నైపుణ్య అభివృద్ధి విజయానికి కీలకం. జేఎన్టీయూ అనంతపురం నినాదాన్ని గుర్తుచేసుకుందాం -"యోగ కర్మసు కౌశలం," భగవద్గీత నుండి, అర్థం - యోగా అంటే చర్యలో నైపుణ్యం. ఇది బుద్ధిపూర్వకంగా, ఖచ్చితత్వంతో చర్యలను చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. మీరు సాఫ్ట్వేర్ను కోడింగ్ చేస్తున్నా, ప్లాంట్ను నిర్వహిస్తున్నా, పాఠశాలలో బోధించినా లేదా మీ స్వంత కంపెనీని నడుపుతున్నా, మీరు చేసే ఏ పనిలోనైనా రాణించండి. భవిష్యత్తుకు నిరోధకమైన, సమస్య పరిష్కారం, విశ్లేషణాత్మక ఆలోచన, భావోద్వేగ స్థితిస్థాపకత, సాంస్కృతిక కమ్యూనికేషన్, డిజిటల్ అక్షరాస్యత వంటి నైపుణ్యాలను పెంపొందించుకోండి. సమాజం పట్ల, ప్రకృతి పట్ల మనకున్న బాధ్యతను మనం మరచిపోకూడదు. నిజమైన విద్య కేవలం వ్యక్తిగత లాభం గురించి కాదు, సామూహిక ఉద్ధరణ గురించి.
గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకసారి చెప్పినట్లుగా "అత్యున్నత విద్య అంటే మనకు సమాచారాన్ని అందించడమే కాదు, మన జీవితాన్ని సమస్త ఉనికితో సామరస్యంగా మార్చేది"అని అన్నారు.
గొప్ప తత్వవేత్త, విద్యావేత్త, భారత మాజీ రాష్ట్రపతి భరతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ ఒకసారి ఇలా అన్నారు "చీమను చూసి క్రమశిక్షణను నేర్చుకో, భూమిని చూసి ఓర్పును నేర్చుకో, చెట్టును చూసి ఎదుగుదల నేర్చుకో, ఉపాధ్యాయుని చూసి సుగుణాలను నేర్చుకో" అని అన్నారని గుర్తు చేశారు.
మనం తెలివైన గ్రాడ్యుయేట్లను మాత్రమే కాకుండా కరుణ, పౌర భావం మరియు జ్ఞానంతో నిండిన మంచి మానవులను తయారు చేయాలి. మన గ్రాడ్యుయేట్లు ఆవిష్కరణ సమ్మిళితత్వం రెండింటిలోనూ విజేతలుగా ఎదగాలి.ముగింపులో, మీలో ప్రతి ఒక్కరి జీవితం ఒక ఉద్దేశ్యం, శాంతి, శ్రేయస్సుతో నిండి ఉండాలని నేను కోరుకుంటున్నాను. మీ కోరికలను సాధించడంలో నిర్భయంగా ఉండండి. ఏ వైఫల్యం మిమ్మల్ని నిరుత్సాహపరచనివ్వకండి ఏ విజయం మిమ్మల్ని సంతృప్తి చెందనివ్వకండి.ప్రపంచం మీ ఆలోచనలు, మీ నాయకత్వం, మీ కరుణ కోసం ఎదురు చూస్తోంది. ధైర్యంగా అడుగు పెట్టండి, వినయంతో ముందుకు సాగండి. జేఎన్టీయూ అనంతపురం వారసత్వాన్ని గర్వంగా ముందుకు తీసుకెళ్లండి. ఈ స్నాతకోత్సవంలో డిగ్రీపట్టాలు అందుకున్న విద్యార్థులు అందరికి మరోసారి అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ ను శాలువాతో సత్కరించి మెమెంటోని వైస్ ఛాన్సర్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లు, జేఎన్టీయూ రిజిస్టర్ కృష్ణయ్య, ఎంఎల్సి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డా.పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీవో కేశవ నాయుడు, యూనివర్సిటీ అధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, జేఎన్టీయూ పరిధిలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థినీవిద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
ఆదివారం 18 మే 2025

# కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో"ప్రపంచ రక్తపోటు" దినోత్సవం

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 17, (రిపబ్లిన్యూస్ )**
స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న టీమ్ ఆసుపత్రి లో కాకినాడ ఐడిఏ ఆధ్వర్యాన ప్రపంచ రక్తపోటు దినోత్సవం సంధర్భంగా ఉచిత వైద్య శిబిరం మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ" రక్తపోటు ,దాని వలన కలికే ప్రమాదాలను ముందస్తుగా గుర్తించడం మరియు ప్రభావవంతమైన నిర్వహణ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మే 17న ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు.ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పకుండా పర్యవేక్షణ మరియు అధిక రక్తపోటును నియంత్రించగల ఆహారపు అలవాట్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ సంవత్సరం, 2025, ప్రపంచ రక్తపోటు దినోత్సవం యొక్క థీమ్ " మీ రక్తపోటును ఖచ్చితంగా కొలవండి, దానిని నియంత్రించండి, ఎక్కువ కాలం జీవించండి"అని తెలిపారు. హృదయ సంబంధిత వ్యాధుల వైద్య



నిపుణులు డా ఆదినారాయణ మాట్లాడుతూ" అధిక రక్తపోటు శరీరంలో క్రమంగా పెరుగుతుందుంటుంది కాబట్టి దీనిని నిశ్శబ్ద హంతకుడు అంటారని, దీని కారణంగా మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్, స్ట్రోక్, గుండె ఆగిపోవడం వంటి వివిధ హృదయ సంబంధ రుగ్మతలు అభివృద్ధి చెందుతాయని ఇది ఎటువంటి హెచ్చరిక సంకేతాలు లేదా లక్షణాలను ఇవ్వదని,అందుకే అందరూ క్రమం తప్పకుండా మీ రక్తపోటు ని పరీక్షించుకోవాలని అన్నారు.
రక్తపోటును తగ్గించడానికి ప్రతీరోజు 30 నిమిషాల వ్యాయామం ,అధిక బరువు ఉన్న సందర్భంలో బరువు తగ్గడం,శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు మరియు చక్కెరను తగ్గించడం ,ఆహారంలో ఎక్కువ పొటాషియం మరియు తక్కువ సోడియం ఉండేలా తీసుకోవడం,ప్రాసెస్ చేసిన ఆహారాన్ని నివారించడం,
ధూమపానం మరియు మద్యపానానికి దూరంగా ఉండటం,అధిక ఒత్తిడిని తగ్గించడంమంచి మరియు ప్రశాంతమైన నిద్రను నిర్వహించడం,వెల్లుల్లి లేదా వెల్లుల్లి సారం సప్లిమెంట్లను ఎక్కువగా తీసుకోవడం,తగినంత ఆరోగ్యకరమైన అధిక ప్రోటీన్ ఆహారాలు తీసుకోవడం,కెఫిన్ తగ్గించడం వంటి జాగ్రత్తలు పాటిస్తే మంచి ఆరోగ్యం మీ సొంతం అని అన్నారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఏ సభ్యులు ,నిమ్మకాయల వెంకటేశ్వర రావు ,టీమ్ ఆసుపత్రి సిబ్బంది,ప్రజలుబీ పాల్గొన్నారు .

# స్వచ్ఛత వార్షికోత్సవాలు పరిసరాలు పరిశుభ్రత మన బాధ్యత

**కాకినాడ ప్రతినిధి మే 17, (రిపబ్లిక్ న్యూస్)**
కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం శ్రీరాంపురం గ్రామంలో స్వచ్ఛత వారకోత్సవంలో భాగంగా. ఈరోజు శ్రీరాంపురం గ్రామపంచాయతీ వద్ద పంచాయితీ కార్యదర్శి. సోమేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు తడి పొడి చెత్త ఎక్కడ లేకుండా ప్రతి ఒక్కరు




బాధ్యతలు తీసుకోవాలని. అదేవిధంగా చెత్త పట్ల బాధ్యత వహించకపోయినట్లయితే అనేక రకమైన వ్యాధులు సంపాదిస్తాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. సచివాలయం ఉద్యోగస్తులు. గ్రామ ప్రజలు. అంగనవాడి ఆయాలు. పంచాయతీ స్లిప్పర్స్. తదితరుని కార్యక్రమంలో పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం
### : డిఎంహెచ్ఓ డా.ఈ.బి.దేవి





**అనంతపురం, మే 17 ( రిపబ్లిక్ న్యూస్ )** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన స్వచ్ఛత హి సేవ, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా ప్రతి మూడవ శనివారం తలపెట్టిన కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఆవరణములో డిఎంహెచ్ఓ,సిబ్బంది కాలిసి పిచ్చి మొక్కలు, చెత్తను తీసి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని అన్నారు.పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి అవకాశం ఉంటుందన్నారు. పరిసరాలు పరిశుభ్రత వల్ల అంటువ్యాధులతోపాటు అనేక రకాలైన వ్యాధులను నివారించవచ్చని, అలాగే దోమల నివారణ సాధ్యపడుతుందని, దోమల వల్ల వచ్చే వ్యాధులను కూడా అరికట్టవచ్చన్నారు. ఇందులో భాగంగా సిబ్బంది చేత స్వచ్ఛ ఆంధ్రకు మేము సైతం ముందుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డా.యుగంధర్, డా.నారాయణస్వామి, డా.అనుపమ జేమ్స్, డా.సురేంద్ర, ఏవో గిరిజ మనోహర్ రావు, త్యాగరాజు, గంగాధర్, పియంఓ నాగన్న, సత్యనారాయణ, విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, ఎన్వైచ్యం కిషోర్, పనీంద్ర, కమలాకర్, సురేష్, పవన్, మల్లిఖార్జున, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత అన్నది మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి : ఎమ్మెల్యే దగ్గుపాటి

## నారాయణపురంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపి అంబికా

**అనంతపురం, మే 17 ( రిపబ్లిక్ న్యూస్ )**
పరిశుభ్రత అన్నది మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయతీలో శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ఇల్లు శుభ్రంగా ఉంటే.. వీధి శుభ్రంగా ఉంటుందని.. వీధి శుభ్రంగా ఉంటే ఊరు శుభ్రంగా ఉంటుందని.. ఊరు శుభ్రంగా ఉంటే రాష్ట్రం శుభ్రంగా ఉంటుందని.. రాష్ట్రం బాగుంటే దేశం బాగుంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణ ఆంధ్ర-స్వచంద్ర కార్యక్రమాన్ని



తీసుకొచ్చినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో ఒక డ్రైన్ క్లీన్ చేసిన పాపాన పోలేదని.. వీధిలైట్లు పోతే వాటిని కూడా మార్చలేదన్నారు. 2014 నుంచి 19మధ్య కాలంలో మంత్రి నారా లోకేష్ ప్రతి విద్యుత్ పోల్ కి ఎల్ఈడి లైట్ ఉండేలా చేశారన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఈ పది నెలల కాలంలోనే 35 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. ఈ ఏడాదిలో 100 కోట్లతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా



పెట్టుకున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. అనంతరం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కింద ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని బీట్ ద హీట్ థీమ్ తో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి వెంకటనాయుడు, స్పెషల్ ఆఫీసర్ సురేష్, పంచాయితి సెక్రటరీ ప్రవీణ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి ని కలిసిన మంత్రాలయం టీడీపీ నాయకులు

**మంత్రాలయం మే18(రిపబ్లిక్ న్యూస్):-**
కర్నూల్ జిల్లా కు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మరియు మున్సిపల్ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ కి స్వాగతం పలికిన మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి మరియు మంత్రాలయం తెలుగుదేశం సీనియర్ నాయకుడు చుడి ఉలిగయ్య స్వాగతం పలికారు. అలాగే నియోజకవర్గనికి సంబంధించి చేయవల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మరియు సీనియర్ నాయకులు చుడి ఉలిగయ్య లేటర్ పాడ్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందజేసి తెలియచేసారు.అలాగే సీఎం పాల్గొన్న పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి





# ప్రభుత్వం చిత్తూర్ పాత బస్సు స్టాండ్ నందు, ప్రయానికుల సౌకర్యార్ధం టాయిలెట్స్ వసతి కల్పించాలి

## : చిత్తూర్ ప్రైవేట్ బస్సు డ్రైవర్లు మరియు కండక్టర్ల యూనియన్





**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 16 మే 2025 ( రిపబ్లిక్ న్యూస్ )**
ఈ రోజు చిత్తూర్ పట్టణం గాంధీ సర్కిల్ లోని పాత బస్సు స్టాండ్ దగ్గరలోని చిత్తూర్ వెల్లోర్ బస్సు స్టాండ్ బస్సు డ్రైవర్ మరియు కండక్టర్ యూనియన్ నాయకులు మురళి, కిరణ్, మగీ, రిపబ్లిక్ మీడియా తో మాట్లుడుతూ గాంధీ విగ్రహం దగ్గరలోని బస్సు స్టాండ్లో ప్రతి రోజు దాదాపు 30 నుండి 60 ప్రైవేట్ మరియు ప్రభుత్వ %ె౹ె% బస్సలు ఆగుతున్నందువలనా రోజు పదివేళ్ళకు పైన ప్రాంతీయ మరియు తమిళ్ నాడు రాష్ట్ర ప్రయానికులు ఈ బస్సు నిలయాన్ని వాడుతున్నారు, ఇంత ఎక్కువ సంఖ్య ప్రయానికులు ఉపయోగించే ఈ బస్సు స్టాండలి గతంలో ఉపయోగంలో ఉన్న టాయిలెట్,,రోడ్ విస్తారనార్ధం కూలకొట్టబడిన అనంతరం బస్సులు కోసం వేచి వుండే స్త్రీ ప్రయానికులు మరియు చిన్న పిల్లలు, వృద్ధులు టాయిలెట్ కోసం ఎక్కువగా ఇబ్బందికి లోనవ్వుతున్నారంటు యూనియన్ నాయకులు తమ ఆవేదన వ్యక్తపరిచారు "!
ఈ విషయమై ప్రభుత్వ యంత్రాంగం స్పందించి, తగిన వసతి కల్పించాలని విన్నవించుకొన్నారు!!

# టిడిపి సీనియర్ నేత మృతి...

## కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు అనుచరులలో ముఖ్యుడు కరిడికొండ బోగాల సుంకన్న

**దేవనకొండ మే 17 (రిపబ్లిక్ న్యూస్ ) :**
కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కరిడికొండ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత భోగాల సుంకన్న అనారోగ్య సమస్యలతో ఈరోజు(మే 17) మృతి చెందారు. ఆయన స్వగృహం నందు చికిత్స పొందుతూ ఈరోజు సాయంత్రం 6:30 కు మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. టిడిపి నేత హఠాన్మరణంతో



దేవనకొండ మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు విచారం వ్యక్తం చేస్తున్నారు.ద

# సీనియర్ అసిస్టెంట్ నీలకంఠ రాజుకు సూపరింటెండెంట్ గా పదోన్నతి



**మహానంది, మే 17,(రిపబ్లిక్ న్యూస్):**
మహానంది దేవస్థానంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. నీలకంఠ రాజుకు ఆలయ సూపరింటెండెంట్ గా పదోన్నతి కల్పిస్తూ ఈవో నల్లకాలువ. శ్రీనివాస రెడ్డి శనివారం ఆదేశాలు జారీ చేశారు. 1991 నుంచి దేవస్థానంలో పనిచేస్తున్న నీలకంఠ రాజు వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందారు. అందులో భాగంగా ఆలయ సూపరింటెండెంట్ గా పదోన్నతి లభించడంతో దేవస్థానం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి. రవిశంకర్ అవధాని, ఏఈఓ ఎర్రమల మధు, ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, ఆలయ ఇన్స్పెక్టర్లు నాగమల్లయ్య, సుబ్బారెడ్డి తో పాటు దేవస్థానం వేద పండితులు, అర్చకులు, సిబ్బంది ఆయనను అభినందించారు.

## జనసేన పార్టీ క్రియాశీలక మెంబర్లను

# ఆపదలో ఆదుకునే పార్టీ జనసేన పార్టీ

### :మంత్రాలయం జనసేన పార్టీ అధ్యక్షుడు బి లక్ష్మన్న



**మంత్రాలయం మే18(రిపబ్లిక్ న్యూస్:-** మంత్రాలయం నియోజవర్గం మంత్రాలయంలో క్రియాశీలక మెంబర్లకు ఐడి కార్డులు కిట్ల పంపిణీ కార్యక్రమం జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న, మంగళగిరి ఆఫీసు నుంచి ప్రత్యేక ఆఫీసర్లు సాయి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.మంత్రాలయం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్, అధ్యక్షులు బి లక్ష్మన్న మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కె.పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ క్రియాశీలక మెంబర్లకు కుటుంబ భరోసా కోసం బీమా పథకాన్ని వర్తింపజేశారు. క్రియాశీలక మెంబర్లకు ఏదైనా ప్రమాదం జరిగితే 50వేల రూపాయల వరకు మెడికల్ ఖర్చులు. ఒకవేళ ప్రమాదంలో చనిపోతే వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల చెక్కు కుటుంబ సభ్యులకు అందజేస్తారని లక్ష్మణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈసారి అత్యధిక సంఖ్యలో క్రియాశీలక మెంబర్లుగా చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోజురోజుకీ జనసేన పార్టీ బలోపేతం అవుతున్నది. రాబోవు కాలంలో ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా జనసేన పార్టీ తన సత్తా చూపిస్తుందని లక్ష్మణ ధీమా వ్యక్తం చేశారు.జనసేన పార్టీ హెడ్ ఆఫీస్ మంగళగిరి ఆఫీస్ నుంచి ప్రత్యేక ఆఫీసర్గా వచ్చిన సాయి జనసేన పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను, జనసేన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీవర్షాలు వచ్చే వేళ ప్రజలంతా

# అత్యంత అప్రమత్తంగా ఉండాలి.

### చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లే అవకాశం ఉంది.

### అవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ బయటికి రాకూడదు.. ఇళ్లలోనే ఉండాలి.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.

**అనంతపురం, మే 17 ( రిపబ్లిక్ న్యూస్ )**
భారీవర్షాల వేళ ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సూచించారు. కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల చెరువులు, వాగులు, వంకలు పొంగిపొర్లే అవకాశం ఉందని, ప్రమాదకరంగా ప్రవహిస్తున్న చెరువులు, వాగులు, వంకలను ఎవరు దాటి ప్రయాణించరాదన్నారు. వర్షాల వేల ప్రమాదకర రహదారుల్లో కూడా వెళ్లరాదన్నారు. అవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ బయటికి రాకూడన్నారు.
భారీ వర్షాల వేళ జిల్లాలోని తడకలేరు, పండమేరు, పెన్నా, హగరి (వేదవతి), చిత్రావతి, కూతలేరు, ఉప్పు వంక, తదితర నదులు, వాగులు, వంకలు, పరివాహక ప్రాంతాల పరిధిలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పరిధిలో మొత్తం 146 ట్యాంకులు ఉండగా, అందులో 2,935 ఎం సి ఎఫ్ టి క్యూసెక్కుల కెపాసిటీ కలిగిన నీరు నిలువ ఉంచే



అవకాశం ఉందన్నారు. అందులో ఇప్పటికే 20 ట్యాంకులు 100 శాతం నీరు నిల్వ ఉండగా, మరో 20 ట్యాంకులు 75 శాతం నీటితో నిండి ఉన్నాయని, 43 ట్యాంకులు 50 శాతం నీటితో నిండి ఉన్నాయని, మరో 63 ట్యాంకుల్లో 25 శాతం నీరు నిల్వ ఉన్నాయన్నారు. మళ్లీ వర్షాలు వస్తే ఇప్పటికే పూర్తిగా నిండిన 20 ట్యాంకుల పరిధిలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు వస్తే ప్రజలు ఎవరూ బయటికి రాకూడదని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు. జిల్లాలోని ఉరవకొండ మండలం బూదిగవి చెరువు మరువ పారుతోందని, శనివారానికి సాధారణ స్థితికి చేరుకుంటున్నారు. భారీ వర్షాలు సమయంలో జిల్లాలో పలు చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ ఉండరాదని సూచించారు.

# ముంబైలో ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదుల పట్టివేత

## ఛత్రపతి విమానాశ్రయంలో పట్టుకున్న ఎన్ఐఏ - కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవేట

ముంబై,**మే-17 రిపబ్లిక్ న్యూస్:-** పహల్గాం ఘటన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట కొనసాగుతోంది. తాజాగా ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు ఐసిస్ అనుమానిత ఉగ్రవాదులను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు అరెస్ట్ చేశారు. ఇండోనేషియాలోని జకార్తా నుంచి భారత్‌కు వచ్చిన ఐసిస్ సభ్యులు అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్‌వాలా, తల్హా ఖాన్‌లను అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి విమానాశ్రయంలోని టెర్మినల్ 2 వద్ద వీరు అనుమానాస్పదంగా తచ్చాడుతుండడంతో ఇమిగ్రేషన్ బ్యూరో అధికారులు అడ్డుకున్నారు. ఐసిస్ స్లీపర్ సెల్ విభాగంతో వీరికి సంబంధాలు ఉన్నట్లు- గుర్తించామన్నారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఇద్దరు నిందితులను ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. 2023లో మహారాష్ట్రలోని పుణేలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ (ఐఈడీలు) తయారీ, పరీక్షలకు సంబంధించిన కేసులో స్థానిక పోలీసులు ఇప్పటికే వీరిని గాలిస్తున్నట్లు సమాచారం. అప్పట్లో వీరు భారత్‌లో ఉన్న స్లీపర్ సెల్స్‌తో దేశంలో ఉగ్ర కుట్రలకు ప్రణాళికలు రచించినట్లు వెల్లడించారు. అదే ప్రదేశంలో స్లీపర్ సెల్స్‌కు బాంబు తయారీ శిక్షణ వర్క్‌షాప్‌ను నిర్వహించారని అధికారులు తెలిపారు. వారిని పట్టుకోవడానికి సమాచారం ఇచ్చిన వారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల నగదు బహుమతిని కూడా ప్రకటించినట్లు- తెలుస్తోంది. గత రెండేళ్లుగా పరారీలో ఉన్న వీరు భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో ముంబయికి రావడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులు పేర్కొన్నారు. వీరితో కలిపి ఇప్పటివరకు 10మంది ఐసిస్ సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు- తెలిపారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలనే భారత ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడం కోసం ఎన్ఐఏ తీవ్రంగా ప్రయత్నిస్తోందని అధికారులు పేర్కొన్నారు. భారత్‌లో ఐసిస్ కార్యకలాపాలను నిర్వీర్యం చేయడానికి ఏజెన్సీ చేస్తున్న ప్రయత్నాలలో ఈ అరెస్టులు ఒక ప్రధాన ముందడుగని తెలిపారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎన్ఐఏ బృందాలు ఉగ్రవాదుల జాడ కోసం జమ్మూకశ్మీర్ అంతటా జల్లెడ పడుతున్నాయి. శనివారం స్థానిక అధికారులతో కలిసి ఉత్తరకశ్మీర్‌లోని కుప్వారా, శ్రీనగర్, గండర్‌బాల్, బారాముల్లా సహా 10 ప్రదేశాల్లో సోదాలు చేపట్టినట్లు- అధికారులు పేర్కొన్నారు. మరోవైపు పంజాబ్‌లోని బబ్బర్ ఖల్సా ఉగ్రవాద సంస్థకు చెందిన 15 ప్రదేశాలపై ఎన్ఐఏ బృందాలు దాడులు చేశాయి.

# ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు - అనంతలో తిరంగా ర్యాలీ

## భారత్ సత్తా చాటిందన్న మంత్రి పయ్యావుల






అనంతపురం,**మే-17 రిపబ్లిక్ న్యూస్:-**
ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో దేశ సైనికులకు
కృతజ్ఞతలు తెలుపుతూ అనంతపురంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా.. జాతీయ జెండా చేత పట్టు-కుని నగర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్.. ఎమ్మెల్యేలు దగ్గుపాటి, పల్లె సింధూర, బండారు శ్రావణి ఇతర ప్రజా ప్రతినిధులు సహ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ ,మాజీ సైనికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా చాటామన్నారు. ఉగ్రవాదం పేరుతో దేశాభివృద్ధిని అడ్డుకునే కుట్రలు, కుతంత్రాలు దేశాన్ని ఏమీ చేయలేవన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశ సైన్యం శక్తి ఏంటన్నది యావత్ దేశానికి తెలిసిందన్నారు. పెహల్గాంలో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీస్తే.. మన సైనికులు కేవలం ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడులు చేశారన్నారు. గుంటూరులో ఆపరేషన్ సింధూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి భారీగా హాజరైన ప్రజలు.. జాతీయ జెండాలతో నగరవీధులలో ర్యాలీ నిర్వహించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గం అని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులను అంతం చేశామనన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హట్సాఫ్ అని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యం అని పెమ్మసాని చెప్పుకొచ్చారు.

## పురుషుల పాలిట మృత్యుఘంటికలు మోగిస్తున్న

# ‘బ్రోకెన్ హార్ట్ సింద్రోమ్’

**‘బ్రోకెన్ హార్ట్ సింద్రోమ్’ తో మహిళల కన్నా పురుషులకే అధిక మరణాలు**

**పురుషుల్లో మరణాల రేటు 11.2%, మహిళల్లో ఇది 5.5%గా నమోదు**

**టకోత్సుబో కార్డియోమయోపతీ లక్షణాలు గుండెపోటును పోలి ఉంటాయి**

**తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడి ఈ వ్యాధికి ప్రధాన కారణం**

**మే-17 రిపబ్లిక్ న్యూస్:-**
సాధారణంగా “బ్రోకెన్ హార్ట్ సిండ్రోమ్”గా పిలిచే టకోత్సుబో కార్డియోమయోపతీ విషయంలో ఓ కీలకమైన అంశం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యాధి బారిన పడుతున్న వారిలో మహిళల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, మరణాల రేటు మాత్రం పురుషుల్లోనే రెండు రెట్లకు పైగా అధికంగా ఉన్నట్లు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ జర్నల్‌లో ప్రచురితమైన ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ఈ పరిస్థితి వైద్య నిపుణులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

### అధ్యయనంలో వెల్లడైన వాస్తవాలు

2016 నుంచి 2020 మధ్య కాలంలో అమెరికాలోని వివిధ ఆసుపత్రుల్లో టకోత్సుబో కార్డియోమయోపతీతో బాధపడుతూ చికిత్స పొందిన దాదాపు 2 లక్షల మంది రోగుల డేటాను పరిశోధకులు విశ్లేషించారు. ఈ విశ్లేషణలో పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి.
మొత్తం కేసుల్లో 83 శాతం మహిళలే ఉన్నప్పటికీ, వ్యాధి తీవ్రత మరణాల రూపంలో పురుషుల్లో ఎక్కువగా కనిపించింది. పురుషుల్లో మరణాల రేటు 11.2 శాతంగా ఉండగా, మహిళల్లో ఇది 5.5 శాతంగా మాత్రమే నమోదైంది. మొత్తం మీద ఈ వ్యాధి కారణంగా మరణాల రేటు 6.5 శాతంగా




ఉందని, ఐదేళ్ల అధ్యయన కాలంలో ఇందులో పెద్దగా మార్పు లేకపోవడం ఆందోళనకరమని నిపుణులు పేర్కొంటున్నారు.

### ఏమిటీ టకోత్సుబో కార్డియోమయోపతీ?

టకోత్సుబో కార్డియోమయోపతీ అనేది ఓ తాత్కాలిక గుండె జబ్బు. తీవ్రమైన మానసిక లేదా శారీరక ఒత్తిడికి గురైనప్పుడు ఇది సంభవిస్తుంది. ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు గుండెపోటును పోలి ఉంటాయి. చాలా సందర్భాల్లో ఇది నయం అయ్యే అవకాశం ఉన్నప్పటికీ, కొన్నిసార్లు ఇది కంజెషన్ వల్ల కలిగే గుండె వైఫల్యం, కార్డియోజెనిక్ షాక్, పక్షవాతం వంటి తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చు.

### నిపుణుల ఆందోళన

ఈ అధ్యయన రచయిత, అరిజోనా విశ్వవిద్యాలయం సార్వర్ హార్ట్ సెంటర్‌లో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ మరియు క్లినికల్ ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్ అయిన డాక్టర్ ఎం. రెజా మొవహెద్ మాట్లాడుతూ, “టకోత్సుబో కార్డియోమయోపతీ వల్ల మరణాల రేటు ఐదేళ్ల అధ్యయన కాలంలో గణనీయమైన మార్పులు లేకుండా అధికంగా ఉండటం మమ్మల్ని ఆశ్చర్యపరిచింది. ఆసుపత్రిలో చేరిన వారిలో తీవ్ర సమస్యలు కూడా ఎక్కువగానే ఉన్నాయి” అని తెలిపారు. “ఇలా మరణాల రేటు ఎక్కువగా కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితికి మెరుగైన చికిత్స, కొత్త వైద్య విధానాలను కనుగొనడానికి మరింత పరిశోధన జరగాల్సిన అవసరం ఉందని ఇది సూచిస్తోంది” అని ఆయన వివరించారు.

### ఇతర ముఖ్యాంశాలు

ఈ అధ్యయనం ప్రకారం, టకోత్సుబో కార్డియోమయోపతీ బాధితుల్లో కంజెషన్ వల్ల కలిగే గుండె వైఫల్యం (35.9%), ఏట్రియల్ ఫిబ్రిలేషన్ (20.7%), కార్డియోజెనిక్ షాక్ (6.6%), పక్షవాతం (5.3%), గుండె ఆగిపోవడం (3.4%) వంటి ప్రధాన సమస్యలు కనిపించాయి. 61 ఏళ్లు పైబడిన వారిలో ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తున్నప్పటికీ, 31-45 ఏళ్ల వయసు వారితో పోలిస్తే 46-60 ఏళ్ల మధ్య వయస్కులలో ఈ వ్యాధి 2.6 నుంచి 3.25 రెట్లు అధికంగా ఉన్నట్లు తేలింది.
శ్వేతజాతీయులలో ఈ వ్యాధి రేటు అత్యధికంగా (0.16%) ఉండగా, స్థానిక అమెరికన్లు (0.13%), నల్లజాతీయులలో (0.07%) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు. బాధితుల మధ్యస్థ గృహ ఆదాయం, ఆసుపత్రి పరిమాణం, ఆరోగ్య బీమా స్థితి వంటి సామాజిక ఆర్థిక అంశాలలో కూడా గణనీయమైన వ్యత్యాసాలు ఉన్నట్లు విశ్లేషణలో తేలింది.
పురుషులలో మరణాల రేటు అధికంగా ఉండటానికి ఒత్తిడిని ఎదుర్కొనే విధానంలో తేడాలు, సామాజిక మద్దతు తక్కువగా ఉండటం వంటివి కారణాలు కావచ్చని నిపుణులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ లింగ వ్యత్యాసాలను పరిష్కరించడానికి, వ్యాధిపై అవగాహన పెంచడానికి మరియు ప్రత్యేక చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఈ అధ్యయనం నొక్కి చెబుతోంది

# శ్రీ వరిసాగుపై చైతన్యం రావాలి

## రైతులు అవగాహన పెంచుకోవాలి

గుంటూరు,**మే-17 రిపబ్లిక్ న్యూస్:-** శ్రీ వరిసాగు యాజమాన్య పద్ధతులపై రైతులుఅవగాహన పెంచుకోవాలని పలువురు వ్యవసాయ వేత్తలు తెలిపారు. శ్రీవరి సాగు నారు నాటడం, విత్తనాలు ఎద జల్లడం రెండు విధాలుగా చేసుకోవచ్చన్నారు. నీటి యాజమన్య పద్ధతులే ప్రధానం అన్నారు. తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం శ్రీ వరిసాగు విధానంగా వివరించారు. నత్రజని చాలా తక్కువ మోతాదులో వాడాలని, సేంద్రియ ఎరువులనే వినియోగించాలన్నారు. డెల్టా ప్రాంతంలో నీటి ఎద్దడి తక్కువగా ఉన్నందున, తక్కువ నీటిని వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో శ్రీ వరిసాగు ద్వారా అధిక దిగుబడులు సాధించ వచ్చన్నారు. ఈతరహాలో బళ్ళారిలో ఎకరాకు 66బస్తాల దిగుబడి సాధించగా, దుగ్గిరాల మండలం చిలువూరులో 48బస్తాలు, బుర్రిపాలెం రైతు 44బస్తాలు దిగుబడులు సాధించినట్లు వివరించారు. రైతు ప్రయోజనాలకు అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతుల పట్ల అవగాహన కార్యక్రమాల ఏర్పాటు చేయడం పట్ల, రైతులు నిర్వాహకులను అభినందించారు. నీటి యాజమాన్య పద్ధతులు, సేంద్రియ ఎరువుల వాడకం, వరినాటే సమయంలో మొక్కకు, మొక్కకు మధ్య నిర్దేశించిన దూరం అమలు చేయడం వంటి మెళకువలు పాటించడం ద్వారా శ్రీ వరిసాగులో అధిక దిగుబడులు సాధించొచ్చని వివరించారు. రైతు వ్యవసాయ ప్రయోజనాలకు అద్దంపడుతూ, శ్రీ వరిసాగుకు, ఎన్ఆర్ఐ పి-003-రవి రకం విత్తనం వినియోగించాలని, నేల చదునుగా ఉండాలన్నారు. పొలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వరి నాట్ల విషయంలో ఒకమొక్క నాటాలని, మొక్కల మధ్య నిర్దేశించిన దూరం పాటించాలన్నారు.

# తిరుపతి గంగమ్మ జాతరకు అరుదైన గుర్తింపు

## పాఠ్యాంశంగా చేర్చిన తమిళనాడు ప్రభుత్వం



తిరుపతి,**మే-17 రిపబ్లిక్ న్యూస్:-** రాయలసీమలో సుప్రసిద్ధ జాతరగా పేరొందిన తిరుపతి తాతయ్యగుంట ’గంగమ్మ జాతర’కు అరుదైన గౌరవం దక్కింది. పాఠ్య పుస్తకాలలో జాతరను పాఠ్యాంశంగా తమిళనాడు ప్రభుత్వం పెడుతోంది. పదో తరగతి తెలుగు రీడర్‌లో గంగ జాతర పాఠ్యాంశం ఉంటుంది. ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ పేట శ్రీనివాసులు రెడ్డి రాసిన గంగ జాతరను తమిళనాడు సర్కార్ పాఠ్యాంశంగా ముద్రించింది. జానపద సాహిత్యాన్ని ఆదరించిన తమిళనాడు ప్రభుత్వానికి రచయిత పేటశ్రీ ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ 2023లో ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గంగమ్మ తల్లి జాతరకు దాదాపు తొమ్మిది శతాబ్దాల గొప్ప చరిత్ర ఉంది. గంగమ్మను శ్రీ వేంకటేశ్వర స్వామి చెల్లెలుగా భావిస్తారు. శ్రీవారికి స్వయాన చెల్లెలుగా టీ-టీ-డీ నుంచి గంగమ్మ సారె అందుకుంటోంది. సనాతన సంప్రదాయాలు, సంస్కృతిని అనుసరిస్తూ జాతరలో రోజుకో వేషం ధరిస్తూ ఏడు రోజుల పాటు- భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. దుష్టుల నుంచి స్త్రీలను కాపాడటానికి స్వయానా అమ్మవారు వివిధ వేషాలతో సాక్షాత్కరించిందన్న విశ్వాసంతో భక్తులు మొక్కులు చెల్లించుకొంటు-న్నారు. మాతంగి వేషంలో మగవారు మహిళల దుస్తులతో నృత్యం చేస్తూ.. అమ్మవారిని దర్శించుకోవడం జాతరలో ప్రత్యేక ఆకర్షణ. ప్రతి ఏడాది చైత్రమాసం చివరి వారంలో ఏడు రోజుల పాటు- జాతర జరుగుతుంది.
------

# వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి

## కాకినాడలో ముగ్గురు, శ్రీకాకుళంలో ఒకరు మృత్యువాత

విజయవాడ,**మే-17 రిపబ్లిక్ న్యూస్:-** వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణంచెందారు. కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తుని హైవేపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. వేగంగా ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న వారు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్ కి తరలించారు. మృతులు రాజమండ్రి అపోలో ఫార్మసి సిబ్బందిగా పోలీసులు గుర్తించారు. శుక్రవారం రాజమండ్రి నుంచి విశాఖపట్నంలో మీటింగ్ కి వెళ్లి, అనంతరం తిరిగి రాజమండ్రికి వస్తుండగా అర్ధరాత్రి ప్రమాదం చోటు-చేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తమ ఆత్మీయులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఇకపోతే శ్రీకాకుళం జిల్లాలో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రూరల్ మండలంలోని జాతీయ రహదారిలో నీలం జూట్ మిల్ దగ్గర ట్రావెల్ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసమయ్యారు. శ్రీకాకుళం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బరంపురం నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ట్రావెల్ బస్సును ఓ గ్రానైట్ లారీ ఢీట్టింది. దాంతో వెనకాలే ఉన్న మరో గ్రానైట్ లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. సడన్ బ్రేక్ కారణంగా వెనుకనున్న లారీ క్యాబిన్‌పై ఓ గ్రానైట్ బ్లాక్ పడింది. లారీ క్యాబిన్‌లో ఇరుక్కుని డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటనలో మొత్తంగా బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిలో ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

## ఎక్స్ వేదికగా పోలీసులకు సిఎం రేవత్ అభినందనలు



హైదరాబాద్,**మే-17 రిపబ్లిక్ న్యూస్:-** డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ’ఎక్స్’ వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

# హాస్పిటల్ ను పరిశీలించి వైద్య సేవలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ




**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మే 17 (రిపబ్లిక్ న్యూస్)** పోలీసు సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత కింద వైద్య సేవలకు సుదూర ప్రాంతాలకు వెళ్లవలసిన సందర్భంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేక చొరవతో ఆదిలాబాద్ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని నక్షత్ర హాస్పిటల్ నందు పలు విభాగాలలో ఇన్ పేషెంట్ అయిన వారికి ఉచిత వైద్య సేవలను ఈరోజు నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం స్థానిక నక్షత్ర హాస్పిటల్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ హాస్పిటల్ పరిసరాలను మరియు అందించే సేవలు హాస్పిటల్ నందు అందించబడే వైద్య సేవల పద్ధతిని పరిశీలించారు. ఐ సి యు, ఎన్ ఐ సి యు, జనరల్ విభాగం, ల్యాబ్, ఓపి, ఆపరేషన్ థియేటర్ లాంటివి పరిశీలించి సిబ్బందికి నాణ్యమైన సేవలు సకాలం లో అందించాలని సూచించారు. ఆరోగ్య భద్రత కింద పోలీసు సిబ్బందికి న్యూరో సర్జరీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్, కిడ్నీ సమస్యలకు, ఇఎన్ టి విభాగాలలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఆస్పత్రి డాక్టర్లు సందీప్ ఐత్వర్ మరియు శిల్ప అకిరా జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛం, శాలువా తో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది ఈ అవకాశాన్ని ఆపత్కాల సమయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పోలీసు సిబ్బందికి సదూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆరోగ్య భద్రత కింద నక్షత్ర హాస్పటల్ లో తెలుపబడిన సేవలను ఇన్ పేషెంట్ విభాగం నందు పొందవచ్చునని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సందీప్ ఐత్వర్, శిల్ప ఆకేరా, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నడి రోడ్డు పై వ్యాపారాలు

# ఇబ్బంది పడుతున్నా ప్రజలు





**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మే 17 (రిపబ్లిక్ న్యూస్):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో పలువురు చిరు వ్యాపారులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు రోడ్డు నిర్మాణం లో ఉన్న ప్రధాన రహదారిపై మెల్ల మెల్లగా రోడ్డు పైన వ్యాపారాలు ప్రారంభించారు.దానికి తోడు ద్విచక్ర త్రి చక్ర, షట్ చక్రాలువాహనాలు నడిరోడ్డుపై పార్కింగ్ చేసి వెళ్లిపోతున్నారు మండల కేంద్రంలో ప్రధానమైన ఈ ఆర్ అండ్ బి రోడ్డు ఇంకా కొంత నిర్మాణంలో ఉంది అయినప్పటికీ కిన్వాట్,సొనాల వెళ్ళే ఆర్టీసి బస్సులు ఇదే రోడ్డుపై నుండి వెళ్ళడం తో బస్ డ్రైవర్ లు ఎంతో ఇబ్బందిగా వాహనాలు నడపాల్సి వస్తుందని వాపోతున్నారు ఇటు పాదచారులు ఎక్కడి నుండి ఏ వాహనం వస్తుందోనని జంకిపోతున్నారు ఇప్పటికయినా పోలీసు అధికారులు అదేవిధంగా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బందిగామారిన నడిరోడ్డు పై ఇష్టరీతిలో వ్యాపారాలు చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వీర సైనికుల ఆత్మ శాంతి చేకూరాలని స్మరిస్తూ దేవాలయంలో అన్నదానం

### వీరశైవ సమాజ సభ్యులు బీదర్ రాజశేఖర్ సహకారంతో





**వికారాబాద్ జిల్లా 17 మే (రిపబ్లిక్ న్యూస్)** : తాండూరు పట్టణంలోని శ్రీ భావిగి భద్రేశ్వరదేవాలయ అన్నదాన సత్రంలో శనివారంపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని వీరశైవ సమాజం సభ్యులు బీదర్ రాజశేఖర్ దాత సహకారంతో వితరణ చేశారు. ఈ సందర్భంగా సమాజం పెద్దలు మాట్లాడుతూ భావిగి భద్రేశ్వర దేవాలయం అన్నదాన కార్యక్రమంలో మా సభ్యులు రాజశేఖర్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇటీవల ఆపరేషన్ సింధూర్ లో వీరమరణం పొందిన వీర సైనికుల ఆత్మ శాంతి చేకూరాలని వారిని స్మరిస్తూ ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందుకు దాతగా సహకరించిన రాజశేఖర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సమాజం ప్రధాన కార్యదర్శి లింగదలి రవికుమార్, సభ్యులు వాలి శ్రవణ్,గాజుల శాంతుకుమార్, నిర్ణీ చంద్రశేఖర్, శెట్టి భాస్కర్ , భద్రన్న, ఆబ్లం సంపత్ కుమార్, గంగా శ్రవణ్, కిరణ్ కుమార్, మరియు సమాజం పెద్దలు,యువ దళ్ అధ్యక్షులు శశాంక్ తదితరులు పాల్గొన్నారు

# నిబంధన ప్రకారం అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేయాలి

### తాండూరు మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ నరేందర్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా 17 మే (రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల జాబితా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తాండూరు మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ నరేందర్ రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు తో పలు విభాగాల అధికారులతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల సర్వే అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఇందిరమ్మ కమిటీ అందజేసిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను సర్వేను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. అదేవిధంగా ఈ నెల 19 వ తేదీ లోపు రాజీవ్ యువ వికాసం లో సిబిల్ స్కోర్ ద్వారా లబ్ధిదారులను గుర్తింపును పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులను గుర్తించాలని సూచించారు. దీనితో పాటు పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నత అధికారులతో పాటు సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకుని రావాలని వాటిని పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు.

# నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్






**వికారాబాద్ జిల్లా 17 మే (రి పబ్లిక్ న్యూస్)**

నకిలీ విత్తనాలు, ఏరువులు విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వానకాల పంటల సంసిద్ధత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువుల సరఫరా, లభ్యత, టాస్క్ ఫోర్స్, అంతర్గత బృందాలు, నకిలీ విత్తనాల నిరోధన, నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలీ విత్తనాలను అరికట్టడంలో ఎలాంటి ఒత్తిడీలకు లొంగకుండా తమ విధులను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా సరిహద్దుల్లో కూడా టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

ప్రభుత్వం వ్యవసాయ రంగానికి వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుతుందని దీనికి అనుగుణంగా వ్యవసాయ రంగం వృద్ధిలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 538 ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణాలను ఎప్పటికపుడు అధికారులు తనిఖీలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఆలాగే జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ... నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై పిడి చట్టమును ప్రయోగించి చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు పంటలు కోల్పోవడంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని, రైతులను కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన తెలిపారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారిపై వెంటనే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డిహెచ్ఎస్ఓ సత్తార్, వ్యవసాయ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తు, పరిశోధనలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలి.

**కోర్టుల నందు శిక్షణ శాతం పెంచే విధంగా దర్యాప్తును చేయాలి.**

**పీపీ ద్వారా పోలీస్ స్టేషన్ రైటర్లకు, సర్కిల్ ఆఫీస్ రైటర్లకు కోర్టు డ్యూటీ అధికారులకు ప్రత్యేక శిక్షణ**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా పోలీసు అధికారులు.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**






**ఆదిలాబాద్ జిల్లా మే 17 (రిపబ్లిక్ న్యూస్)**

న్యాయస్థానం నందు శిక్షల శాతం పెంచే విధంగా దర్యాప్తు మరియు పరిశోధన నిర్వహించే అధికారులకు మరియు రైటర్లకు పిపి ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణలో స్టేషన్ రైటర్లు సీఐ ఆఫీస్ రైటర్లు సిసిటిఎన్ఎస్ అధికారులు కోర్టు డ్యూటీ అధికారులు సమావేశంలో మరియు పోలీస్ స్టేషన్ ఎస్హెచ్వోలు సిఐలు పోలీసు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పాల్గొని సిబ్బందితో మాట్లాడుతూ కేసుల దర్యాప్తు పరిశోధనలు నాణ్యతా ప్రమాణాలను పాటించాలని తెలిపారు. సరైన దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేసినప్పుడు ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చేయాలన్నారు. అదేవిధంగా సి సి టి ఎన్ ఎస్ రైటర్లు ఎప్పటికప్పుడు కేసు వివరాలను ఆన్లైన్లో నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారులు చార్జిషీటు పొందిన సందర్భంలో ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అన్ని సరైన విదంగా ఉన్నాయని ధ్రువీకరించాలని తెలిపారు. ప్రతివారం కోర్టు డ్యూటీ అధికారులు మరియు రైటర్లు సమావేశం ఏర్పాటు చేసుకొని చేసేటువంటి చిన్న చిన్న తప్పులను సరిచేసుకుంటూ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా శిక్షణను అందించిన పి పి నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ న్యాయస్థానాల నందు ఎలాంటి తప్పులు చేయడం వల్ల శిక్షలు పడకుండా నేరస్తులు తప్పించుకుంటారు అనే విషయాన్ని క్షుణ్ణంగా ప్రతి ఒక్కరికి వివరించారు. వివరించిన అంశాలలో పరిశోధన మరియు సాక్షుల ప్రవర్తన, వాంగ్మూలము, సాక్షులు తప్పుడు వాంగ్మూలాని సమర్పించిన లేదా నేరస్థుల వైపు వాంగ్మూలన తెలియజేసిన సందర్భాలలో సరైన నేరస్థులకు శిక్షలు పడే అవకాశం తక్కువగా ఉంటాయని తెలిపారు. ఎఫ్ ఐ ఆర్ లో పొందుపరచవలసిన అంశాలు క్షుణ్ణంగా ఏ ఒక్క కాలిని విడిచిపెట్టకుండా పూర్తి వివరాలను పొందుపరచాలని సూచించారు. బాధితునికి న్యాయం చేకూర్చినప్పుడు సరైన న్యాయం లభించినప్పుడు చట్టంపై గౌరవం లభిస్తుందని తెలిపారు. నేరాలను తగ్గుముఖం చేయడంతో పాటు బాధింపబడిన నష్టపోయిన బాధితులకు సరైన సమయంలో న్యాయం చేయడం చాలా ముఖ్యమైన అంశమని సూచించారు. ఎఫ్ ఐ ఆర్ మరియు పార్ట్ టు స్టేట్మెంట్ కోర్టులో పొందుపరచవలసిన ప్రతి ఒక్క అంశంపై క్షుణ్ణంగా వివరించి శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, డి సి ఆర్ బి ఎస్సై మహేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 18 రాష్ట్రాల్లో భూభారతి పై అధ్యయనం..

**ప్రజలు మేధావులతో చర్చించాకే చట్టంగా రూపకల్పన..**

**భూభారతి చట్టం దేశానికి రోల్ మోడల్ రైతులను అధికారులు ఇబ్బంది పెట్టవద్దు.**

**రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



,(హైదరాబాద్): **మే-17 రిపబ్లిక్ న్యూస్:-**

మే17,భూభారతి చట్టం దేశంలోని రోల్ మోడల్ గా నిలుస్తుందని,18 రాష్ట్రాలలో భూ చట్టాలపై అధ్యయనం చేశామని,అక్కడ భూ సమస్యలకు సంబంధించి ఏమేం చర్యలు చేపట్టారో తెలుసుకున్నాకే అన్నింటినీ క్రోడీకరించి ఈ చట్టాన్ని రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతులు,ప్రజల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, పేదలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో లక్షలాదిమంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు సేకరించి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు.శనివారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, పేదవారికి న్యాయం జరగాలని,భూమి ఉన్న ఆసాములకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతోనే అద్భుతమైన చట్టాన్ని తెచ్చామని తెలిపారు.

రాష్ట్రంలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, అందులో భాగంగానే జూన్ రెండు నుంచి రాష్ట్రంలోని పదివేల పైగా రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులకు కేటాయిస్తామని చెప్పారు.గతంలో కేసీఆర్ నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కలిసి ధరణి అనే చట్టాన్ని తీసుకొచ్చి ప్రజలను తిప్పలు పెట్టారని పేర్కొన్నారు.పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన రెవెన్యూ గ్రామ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వివిధ భూ సమస్యలకు సంబంధించి 13వేల దరఖాస్తులు వచ్చాయని,వీటిని సత్వరమే పరిష్కరించేందుకు దృష్టి పెట్టామని పేర్కొన్నారు.

ప్రతి భూ సమస్యకు పరిష్కారం లభించే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించామని, తహశీల్దార్ స్థాయి నుంచి సిసిఎల్ఏ వరకు అధికారాలను వికేంద్రీకరించి రైతులకు మేలు జరిగేలా చూస్తున్నామన్నారు. భూ సమస్యలకు సంబంధించి ఆపిల్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.ఈ నెల ఆఖరి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ నిర్మాణం చేపట్టేందుకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పూర్తి చేస్తామని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి తీరుతామని ఈ కార్యక్రమం ఐదేళ్ల వరకు కొనసాగుతుందని, ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలో సర్వేయర్లను నియమిస్తున్నామని ప్రతి మండలంలో 10 నుంచి 15 మందిని నియమిస్తామని తెలిపారు.జూన్ 2 నుంచి తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని ఇందులో భాగంగా 10, 956 రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులను కేటాయిస్తామని తెలిపారు.డిసెంబర్ 31 కి భూమి అమ్మకాలు కొనుగోలు సంబంధించి పక్కాగా లెక్కలు తీసేలా భూభారతి చట్టంలో రూపొందించామని తెలిపారు.ఈ సందర్భంగా రైతులకు భూహక్కు పత్రాలను మంత్రి పొంగులేటి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో 20 మంది మావోయిస్టులు అరెస్ట్



ములుగు:మే 17 (రిపబ్లిక్ న్యూస్)

ములుగు జిల్లా పోలీసులు భారీగా మావోయిస్టులను అరెస్టు చేసి మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురు దెబ్బ కొట్టారు. ములుగు జిల్లాలో మావోయిస్టులకు భారీ ఎదురు దెబ్బ తగిలింది. మావోయిస్టులపై ఆపరేషన్ కగార్ ఎఫెక్ట్ చూపిస్తుంది. సుమారు ఎనిమిది మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోగా, మరో 20 మంది అరెస్ట్ అయ్యారు. తెలంగాణ-చత్తీస్ ఘడ్ సరిహద్దుల సమీపంలో గల వెంకటాపురం, వాజేడు, పేరూర్, పోలీస్ స్టేషన్ పరిధిలోగల కర్రే గుట్ట అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ నిర్వహించి మొత్తం 20 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. వారి దగ్గర నుంచి భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ శబరిష్ ఎదుట వివిధ హెూదాల్లో పని చేస్తున్న మావోయిస్టు పార్టీ సభ్యులు ఈరోజు లొంగిపోయారు. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోవడానికి నక్సలైట్లు సుముఖత చూపిస్తున్నారు. పోలీసులు నిర్వహిస్తున్న పోరు కన్నా- ఊరు మిన్న.. మన ఊరుకి తిరిగి రండి అనే కార్యక్రమంతో సత్ఫలితాలు ఇస్తున్నాయి. అయితే, లొంగిపోయిన మావోయిస్టుల మీద ఉన్న రివార్డులు 24 గంటల్లో వారీ ఆకౌంట్లో జమ చేస్తున్నా మని ఎస్పీ శబరిష్ తెలిపారు. లొంగిపోయిన మావోయి స్టులకి పునరావాసం కల్పించి అన్ని విధాల ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు. వారి ఆరోగ్య సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం అని పేర్కొన్నారు.



# తండ్రి వల్లే ఇంట్లో నుంచి పారిపోయా

హైదరాబాద్ కు చెందిన విజయ్ వర్మ తన కెరీర్ ను ముందుగా నాటకరంగంలో స్టార్ట్ చేశాడు. ఆ తర్వాత పూణెలోని ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ లో చేరి, అక్కడ రెండేళ్ల పాటూ యాక్టింగ్ లో ట్రైనింగ్ తీసుకుని ఆ తర్వాత అవకాశాల కోసం ముంబై వెళ్లాడు. ముందు షార్ట్ ఫిల్మ్ తో ఇండస్ట్రీలోకి ఎంటరైన విజయ్ వర్మ ఇప్పుడు బాలీవుడ్ కు వెళ్లి అక్కడ సినిమాలు, సిరీస్‌లు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తాను అసలు సినిమాల్లోకి ఎలా వచ్చాడో అనే విషయంపై మాట్లాడాడు విజయ్ వర్మ. సినిమాల్లోకి వెళ్తానని చెప్పినప్పుడు ఇంట్లో వాళ్లు అసలు ఒప్పుకోలేదని, వాళ్లు తనను ఆ విషయంలో ఎంకరేజ్ చేయనందువల్లే ఇంటి నుంచి పారిపోయి బయటకు వచ్చానని విజయ్ వర్మ వెల్లడించాడు. చిన్నప్పట్నుంచి యాక్టర్ ను కావాలని, దాని కోసం ట్రైనింగ్ కచ్చితంగా తీసుకోవాలని అనుకునేవాడినని, కానీ తన ఆలోచన, నిర్ణయం ఇంట్లో వారికి ఏ మాత్రం నచ్చలేదని చెప్పాడు విజయ్ వర్మ. తమ తండ్రి తనతో అంత క్లోజ్ గా ఉండేవారు కాదని, పిల్లలు క్రమశిక్షణగా ఉండాలని ఆయన ఎప్పుడూ చెప్తుంటారని విజయ్ వర్మ తెలిపాడు అందుకే ఎవరికీ తెలియకుండా ఫ్రెండ్స్ నుంచి డబ్బులు అప్పుగా తీసుకుని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాకు అప్లై చేసుకుని అక్కడ సీట్ వచ్చాక ఇంట్లో ఎవరికీ చెప్పకుండా పారిపోయి వచ్చేశానని చెప్పాడు. మామూలుగా ఎవరైనా ఇంట్లో నుంచి బయటికొచ్చేటప్పుడు ఎలాంటి ప్లాన్ చేసుకోరు. బయటికొచ్చాకే ఏం చేయాలా అని ఆలోచిస్తుంటారు. కానీ తాను మాత్రం ముందే అంతా ప్లాన్ చేసుకుని ఆ తర్వాతే ఇల్లు దాటినట్టు వెల్లడించాడు విజయ్ వర్మ. అలా పారిపోయి వచ్చినప్పటికీ, ఇప్పుడు కుటుంబ సభ్యులు తనను చూసి గర్వించే స్థాయికి వచ్చానని, ఇప్పుడు పరిస్థితులన్నీ చక్కబడ్డాయని విజయ్ వర్మ తెలిపాడు. హైదరాబాద్ అయినప్పటికీ సౌత్ సినిమాల్లో నటించకపోవడం గురించి విజయ్ మాట్లాడుతూ, దానికి పెద్దగా కారణాలేమీ లేవని చెప్పాడు. ప్రస్తుతం విజయ్ బాలీవుడ్ సిరీస్‌లు, సినిమాలే చేస్తున్నాడు.




# నయనతారను ఒప్పించేశారు

## చిరు సరసన మరోమారు ఓకే

ఒక్కోసారి అలా అలా జరిగిపోతుంది. అయితే దేనికైనా టైమ్ రావాలి... అంతే! అగ్ర కథానాయకుడు చిరంజీవి , దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఒక కొత్త సినిమా పట్టాలెక్కిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథానాయికగా నయనతార నటించనున్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ.. నయనతార కథానాయికగా నటిస్తున్నారని టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఓ ఆసక్తికర వీడియోను ఈ సందర్భంగా పంచుకుంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తున్నారని చెప్పింది. ఒక ఆసక్తికర వీడియోను పంచుకుంది. వీడియో చివర్లో చిరంజీవి మేనరిజంలో 'హలో మాస్టారు.. కెమెరా కొద్దిగా రైట్ టర్నింగ్ ఇచ్చుకోమ్మా ' అంటూ ఆమె చెప్పిన సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. టీమ్‌లోకి ఆమెను స్వాగతిస్తూ చిరు సైతం పోస్టు పెట్టారు. హ్యాట్రిక్ మూవీకి స్వాగతం. ఆమెతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' తర్వాత చిరు – నయన్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో నటించనున్నారు. ఇందులో ఇద్దరు కథానాయికలు కనిపించే అవకాశం ఉందని ఓ పాత్ర కోసం అదితిరావు హైదరిని సంప్రదించారని సమాచారం. భీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# కమల్ హాసన్ 'థగ్ లైఫ్' అఫిషియల్ ట్రైలర్




ఎన్నో ఏళ్ల తర్వాత అగ్ర నటుడు కమల్ హాసన్, సీనియర్ దర్శకుడు మణిరత్నం కాంబోలో వస్తున్న చిత్రం థగ్ లైఫ్. కమల్ కు చెందిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మణిరత్నంకు చెందిన మద్రాస్ టాకీస్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నేడు ఈ చిత్రం నుంచి అఫిషియల్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. మణిరత్నం స్టయిల్లో కమల్ హాసన్ మార్క్ మిస్ కాకుండా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. సింబు ప్రతినాయక పాత్ర పోషించినట్టు తెలుస్తోంది. మాంచి గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లేతో స్టోరీ అల్లుకున్నట్టు మణిరత్నం హింట్ ఇచ్చాడు. ఇందులో కమల్ హాసన్, సింబు, త్రిష, ఐశ్వర్యలక్ష్మి, అశోక్ సెల్వన్, అభిరామి, జోజు జార్జ్, నాజర్, మహేశ్ మంజ్రేకర్, అలీ ఫజల్ నటించారు. ఏఆర్ రెహమాన్ సంగీతం థగ్ లైఫ్ చిత్రానికి అదనపు ఆకర్షణ. కాగా, ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ ను మే 24న నిర్వహించాలని చిత్రబృందం నిర్ణయించింది.

# అలాంటివి తింటే ఎక్స్‌ట్రా వర్కవుట్స్ తప్పవు

మూడేళ్ల ముందు టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ప్రస్తుతం తెలుగులో సినిమాలు చేయడం లేదు. ముకుంద సినిమాతో టాలీవుడ్ కు ఎంట్రీ ఇచ్చిన పూజా తక్కువ కాలంలోనే సౌత్ లోని అగ్ర హీరోలందరితో జత కట్టి స్టార్ హీరోయిన్ గా నిలిచింది. కానీ వరుస ఫ్లాపులు పూజాకు తెలుగులో ఆఫర్లను తగ్గించేశాయి.రాధేశ్యామ్ తర్వాత పూజా కెరీర్ బాగా డల్ అయిపోయింది. ఆ తర్వాత నుంచి పూజా ఏ సినిమా చేసినా ఫ్లాపే అవుతుంది. దీంతో దర్శకనిర్మాతలు ఆమె వెంట పడటం మానేశారు. అయితే రీసెంట్ గా సూర్య హీరోగా కోలీవుడ్ లో పూజా హెగ్డే రెట్రో అనే సినిమా చేసిన సంగతి తెలిసిందే. రెట్రో ప్రమోషన్స్ లో భాగంగా పూజా తాను త్వరలోనే తెలుగులో ఓ లవ్ స్టోరీ చేయబోతున్నట్టు వెల్లడించింది.రెట్రో సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఆ సినిమాను అందరికంటే ఎక్కువగా ఓన్ చేసుకుని మరీ పూజా ప్రమోషన్స్ చేస్తే ఆ సినిమా కూడా అమ్మడి ఆశలపై నీళ్లు చల్లింది. కోలీవుడ్ లోనే సక్సెస్ అవని ఈ సినిమాను తెలుగులో ఎవరూ పెద్దగా పట్టించుకున్నది లేదు. ప్రస్తుతం తమిళంలో విజయ్ తో కలిసి జన నాయగన్ సినిమా చేస్తున్న పూజా ఆ సినిమాతో ఎలాగైనా సక్సెస్ అందుకోవాలని చూస్తోంది.జన నాయగన్ హిట్ అయితే పూజాకు మళ్లీ అవకాశాలు వచ్చే ఛాన్సుంది. ఆ సినిమా కూడా అమ్మడికి నిరాశే మిగిలిస్తే ఇక పూజా తన కెరీర్ పై ఆశలు వదులుకోవాల్సిందేననే పరిస్థితికి వస్తుంది. అయితే పూజా చేతిలో ఆఫర్లున్నా లేకపోయినా అమ్మడు ఫిట్‌నెస్, వర్కవుట్స్ విషయంలో మాత్రం చాలా కేర్ తీసుకుంటూ ఉంటుంది.అందులో భాగంగానే రీసెంట్ గా ఇన్‌స్టాలో అమ్మడు ఓ స్టోరీ పెట్టింది. బ్రెడ్, నూడుల్స్ లాంటివి తింటే ఎక్స్‌ట్రా వర్కవుట్స్ చేయాల్సిందేనంటూ పూజా ఓ సెల్ఫీని పోస్ట్ చేసింది. ఆ సెల్ఫీలో పూజా అప్పుడే వర్కవుట్స్ చేసి అలసిపోయి పడుకున్నట్టు కనిపిస్తోంది. పూజా షేర్ చేసిన ఈ సెల్ఫీ స్టోరీ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది.



# హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్‌తో నీహారిక

## నమ్మలేక పోతున్నానంటూ..ఎమోషనల్



ప్రపంచవ్యాప్తంగా యాక్షన్ ప్రియులు ఎంతగానో అభిమానించే టామ్ క్రూజ్‌ను కలవడం సంతోషంగా ఉందని నటి నీహారిక చెప్పారు. ఇది నిజమేనని నమ్మడానికి చాలా సమయం పట్టేలా ఉందని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అంతేకాకుండా.. కలలో కూడా తాను ఇలాంటిది ఊహించలేదంటూ తన ఆనందాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని చూసిన సినీ ప్రముఖులు, నెటిజన్లు.. నువ్వు సూపర్ లక్కీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హాలీవుడ్ ప్రముఖ నటుడు టామ్ క్రూజ్‌ను సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, నటి నిహారిక కలిశారు. టామ్ క్రూజ్ నటించిన 'మిషన్ ఇంపాసిబుల్: ద ఫైనల్ రెకనింగ్' సినిమా ప్రీమియర్ యూకేలో జరిగింది. తమ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సోషల్‌మీడియా తారలను ఈ ప్రీమియర్ షోకు టీ–మ్ ఆహ్వానించింది. ఇందులో పాల్గొన్న నిహారిక.. టామ్ క్రూజ్‌తో ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్న 'మిషన్ ఇంపాసిబుల్' ఫ్రాంఛైజీల్లో భాగంగా రూపొందిన ఎనిమిదో చిత్రమిది. స్పై యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో క్రిస్టోఫర్ మేక్క్వారీ దీనిని రూపొందించారు. శనివారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టామ్ క్రూజ్ కేన్స్ వేడుకల్లోనూ పాల్గొన్నారు. 'మిషన్ ఇంపాసిబుల్: ది ఫైనల్ రెకనింగ్' ను కేన్స్‌లో ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఐదు నిమిషాల పాటు– నిలబడి చప్పట్లు– కొట్టడం విశేషం. దీంతో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. 'ఈ ఫ్రాంఛైజీలో నన్ను భాగం చేసినందుకు దర్శకుడికి కృతజ్ఞతలు. నా దశాబ్దాల ప్రయాణంలో నేను వేసిన ప్రతి అడుగుకు మీరు సహకరించారు. ఈరోజు ఇక్కడ కేన్స్‌లో ఇలాంటి అద్భుతమైన క్షణాలు గడుపుతానని కలలో కూడా ఊహించలేదని అన్నారు.

# ప్రభాస్ కు రుణపడి ఉంటా

## రక్తం పంచుకు పుట్టినవాళ్లే నా పతనం కోరుకుంటున్నారు... : మంచు విష్ణు

నటుడు మంచు విష్ణు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం 'కన్నప్ప'. ఈ సినిమా జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో, ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విష్ణు, పలు ఆసక్తికర విషయాలతో పాటు కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా తన చిత్ర ప్రయాణంలో ఎదురైన ఇబ్బందులు, కొందరి ప్రవర్తన గురించి మాట్లాడుతూ, సొంతవాళ్లే తన పతనం కోరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో, అడగ్గానే సాయం చేయడానికి ముందుకొచ్చిన ప్రభాస్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.ఈ సినిమా కోసం ప్రభాస్ చేసిన సహాయాన్ని విష్ణు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఈ రోజుల్లో చిన్న స్థాయి నటులు కూడా సరిగ్గా పట్టించుకోరు, సాయం చేయరు. కానీ, అంత పెద్ద స్టార్ అయిన ప్రభాస్ ఎలాంటి గర్వం చూపించకుండా, అడగ్గానే వెంటనే 'కన్నప్ప'లో నటించేందుకు అంగీకరించారు. నా రక్తం పంచుకు పుట్టినవాళ్లే నా పతనం కోరుకుంటున్న ఈ తరుణంలో, ప్రభాస్ నాకు అండగా నిలవడం గొప్ప విషయం. అందుకే ఆయనంటే నాకు చాలా గౌరవం" అని విష్ణు భావోద్వేగంగా పేర్కొన్నారు.'కన్నప్ప' చిత్రంలో ప్రభాస్‌తో పాటు మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ వంటి ప్రముఖ తారలు కూడా కీలక పాత్రల్లో నటించారని విష్ణు వెల్లడించారు. వారందరూ తనపై ఉన్న అభిమానంతోనే ఈ చిత్రంలో భాగమయ్యారని, వారి సహకారాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని చెప్పారు. సినిమా కోసం చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరూ ఎంతో కష్టపడ్డారని, అద్భుతమైన పనితీరు కనబరిచారని ప్రశంసించారు.

మరోవైపు, 'కన్నప్ప' సినిమాలో కొన్ని లోపాలు ఉన్నాయంటూ కొందరు సెన్సార్ బోర్డుకు ఫిర్యాదు లేఖలు రాశారని విష్ణు తెలిపారు. "అలాంటి వారిని చూస్తే నాకు నవ్వొస్తుంది. బహుశా వారికి చరిత్ర సరిగ్గా తెలిసి



ఉండకపోవచ్చు. మేం ఎంతో పరిశోధన చేసి, చాలా మంది అర్చకులకు సినిమా చూపించి, వారి ఆమోదం పొందిన తర్వాతే తుది నిర్ణయం తీసుకున్నాం. అందరూ సినిమా చాలా బాగుందన్నారు" అని విష్ణు వివరించారు.తన తండ్రి మోహన్ బాబు ముఖంలో సంతోషం చూడటమే తనకు అన్నింటికన్నా ముఖ్యమని విష్ణు అన్నారు. ఆయన కోసమే ఈ సినిమాలో చాలా విషయాలను జాగ్రత్తగా చూసుకున్నానని... తన సినిమా విషయంలో ఆయన చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు.



# చార్మీ.. చాలా రోజుల తరువాత

టాలీవుడ్‌లో ఒకప్పుడు గ్లామరస్ హీరోయిన్‌గా వెలుగొందిన చార్మీ కౌర్, చాలా రోజుల తర్వాత తన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. తన 38వ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఈ ఫోటోను అప్‌లోడ్ చేసింది. చార్మీ ఈ ఫోటోలో ఎప్పటిలాగే అందంగా, ఎనర్జిటిక్‌గా కనిపించింది, ఆమె స్టైల్ అందరినీ ఆకర్షించింది. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అనుకోకుండా ఒక రోజు', 'లక్ష్మి' సినిమాలతో ఒకప్పుడు హీరోయిన్‌గా టాలీవుడ్‌లో స్టార్‌డమ్ సంపాదించిన చార్మీ, 2015 తర్వాత నటనకు దూరమైంది. ఆమె నిర్మాతగా మారి, పూరి జగన్నాథ్‌తో కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పలు సినిమాలను నిర్మించింది. నిర్మాతగా ఆమె విజయవంతమైన ప్రయాణం సాగుతున్నప్పటికీ, ఆమె నటనను మిస్ అవుతున్నామని అభిమానులు అంటున్నారు.

# వేసవి తాపాన్ని అరికట్టేలా చర్యలు చేపట్టండి

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**పాణ్యం, ప్రతినిధి,17,మే, ప్రజా రిపబ్లిక్ న్యూస్,**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శనివారం పాణ్యం మార్కెట్ యార్డులో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డిపిఓ శివారెడ్డి, తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు తోడ్పాటు అందించాలన్నారు. ఈ మాసం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ వేసవి తాపాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించిందన్నారు. అనంతరం సమీపంలోని ఇసుక డంప్ ను జిల్లా కలెక్టర్ పరిశీలిస్తూ హౌసింగ్ లబ్ధిదారులకు అవసరమైన ఇసుకను ఈ డంప్ ద్వారా అందజేసి వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలువ పందిళ్లను పరిశీలిస్తూ ఆర్టీసీ ఆర్ఎంతో సమన్వయం చేసుకొని వీలైనంతవరకూ చలువ పందిళ్ళను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆర్టీసీ ప్రాంగణంలో నిర్మిస్తున్న మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రయాణికులకు





అందుబాటులో తేవాలన్నారు. బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను పరిశీలించి అక్కడ ప్రయాణికులకు అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టర్ వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా చలివేంద్రాల చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటంతో పాటు స్వచ్ఛమైన త్రాగునీరు అందజేయాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలిస్తూ ఇంటింటి చెత్త సేకరణ పై ఆరా తీసి తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి తయారుచేసే వర్మీ కంపోస్ట్ పై కలెక్టర్ ఆరా తీశారు. ఇంటింటి నుంచి సేకరిస్తున్న చెత్తను నిల్వ చేసుకోవడానికి స్థలం కేటాయించాలని సిబ్బంది కలెక్టర్ ను కోరగా అందుకు తగు స్థలాన్ని అన్వేషించాలని తహశీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్థానిక శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి మరింత మెరుగైన రీతిలో శిక్షణ కేంద్రాన్ని తీర్చిదిద్దాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది జనవరి నుండి ప్రతినెలా ఒక థీమ్ తో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామన్నారు. జనవరిలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్, ఫిబ్రవరి మాసంలో సోర్స్ రిసోర్స్, మార్చి మాసంలో సింగల్ యూస్ ప్లాస్టిక్ ప్రమోట్ రీ యూజబుల్, ఏప్రిల్ మాసంలో ఇ-చెక్, ఈ మే మాసంలో "బీట్ ది హీట్" వేడిని ప్రభావాలను తగ్గించడం అనే థీమ్ తో కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన ట్రాఫిక్ కూడళ్ల వద్ద షేడ్ నెట్స్, త్రాగు నీటి సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వేడి తీవ్రతను తగ్గించడానికి రూఫ్ టాప్ గార్డెనింగ్, ప్లాంటేషన్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పాణ్యం మండల కేంద్రంలో అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలందరి చేత స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు

# కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

## జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక

**నంద్యాల ప్రతినిధి, మే, 17, రిపబ్లిక్ న్యూస్ :-**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా సిబ్బంది కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రవికుమార్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా కృషి







చేయాలన్నారు. ప్రతి నెల ఒక థీమ్ తో కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా సిబ్బంది సహాయ సహకారాలు అందజేయాలన్నారు. అదే విధంగా కలెక్టరేట్ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన మీద ఎంతగానో ఉంటుందన్నారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి సిబ్బంది అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు సహకరించండి

## జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్

**నంద్యాల ప్రతినిధి, మే, 17, రిపబ్లిక్ న్యూస్ :-**

స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ కోరారు. డిఆర్ఓ ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీఎస్పీ పార్టీ ప్రతినిధి కొట్టం శ్రీనివాసులు, సిపిఎం పార్టీ ప్రతినిధి పి.నరసింహులు, బిజెపి పార్టీ ప్రతినిధి కే.చంద్రశేఖర్, టిడిపి పార్టీ ప్రతినిధి కే శివరాం రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము



నాయక్ మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బూతుల వారీగా ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశామని... ఈ మేరకు ఓటర్ల జాబితాలోని డెత్ ఓటర్లు, చేర్పులు, మార్పులు బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ తెలిపారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ 80 సంవత్సరాలు పైబడిన వారికి హెూం ఓటింగ్ ఎలా అవకాశం కల్పిస్తారో, అదే రీతిలో గర్భిణీ స్త్రీలకు కూడా కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను కోరారు. పురుష, మహిళ ఓటర్లకు కేటాయించిన పోలింగ్ బూతుల్లో కుటుంబ సభ్యులందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# హత్య కేసులో ముద్దాయి లు అరెస్టు

**గడివేముల, ప్రతినిధి, మే,17,ప్రజా రిపబ్లిక్ న్యూస్,**

09.05.2025 వ తేదీన గువ్వల జనార్ధన్, గడివేముల గ్రామము అని వ్యక్తి తన తమ్ముడు గువ్వల రాజు, గత సుమారు 14 దినముల నుండి కనబడడం లేదు అని గడివేముల పోలీసు స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా, దాని పైన గడివేముల ఎస్ ఐ, %జతీ చీశీ% 21/2025 యూ,హెచ్, మ్యాన్ మిస్సింగ్ కేసుగా నమోదు చేసినారు. ఆ తరువాత 10.05.2025వ తేదీ గడివేముల వి ఆర్ ఓ,గడివేముల గ్రామ పొలిమేరలో అబ్దుల్ రహీం యొక్క మొక్కజొన్న పొలం లో ఏవో గుర్తు తెలియని చిన్న చిన్న ఎముకలు ఉన్నాయి అని వచ్చిన సమాచారం పై అక్కడికి వెళ్ళి, పొలాన్ని పరిశీలించగా అక్కడ ఏయో కొన్ని ఎముకలు అక్కడక్కడ పడి ఉన్నాయి అని గడివేముల పోలీసు స్టేషన్ వచ్చి ఇచ్చిన ఫిర్యాదు పై గడివేముల పోలీసు 5 %జతీ.చీశీ 23/2025 ఖ/సావష 194 దీచీూా (ణమ్ఫ్త్ర ఝబంవ అశీ ఎఅశీఎఅ%) నమోదు చేసినారు. ఆ తరువాత కేసు ధర్యాప్తులో భాగంగా పాణ్యం సి ఐ,వి కిరణ్ కుమార్ రెడ్డి గడివేముల ఎస్, ఐ, సి,నాగార్జున రెడ్డి , పాణ్యం ఎస్ ఐ,టి నరేంద్ర కుమార్ రెడ్డి మరియు వారి సిబ్బందితో మరియు రెవెన్యూ అధికారులతో కలసి సదరు



పొలం వద్దకు వెళ్ళి అక్కడ కుణ్ణంగా పరిశీలించగా అక్కడక్క కొన్ని ఎముకలను గుర్తించి, దానిని కేసులో దర్యాప్తులో భాగంగా రెవెన్యూ అధికారుల సమక్షములో స్వాధీనంలోకి తీసుకున్నాము. వాటిని ఫోరెన్సిక్ మెడిసిన్ నంద్యాల వారికి పంపడమైనది.

సదరు మిస్సింగ్ కేసు దర్యాప్తులో భాగంగా, కనపడకుండా పోయిన గువ్వలరాజు యొక్క ఆచూకీ నిమిత్తం అతనితో కలసి తిరిగే వ్యక్తుల గురించి విచారణగా చేస్తూ ఉండగా, 23.04.2025 గడివేముల మండలము, కె బొల్లవరం గ్రామానికి చెందిన మేకల మహేంద్ర మరియు అతని స్నేహితుడు బిలకలగూడూరు గ్రామానికి చెందిన కొత్తలోకేష్ ఇద్దరు కలసి గువ్వలరాజును మోటార్ సైకిల్ పై బిలకలగూడూరు రోడ్డు ప్రక్కన ఉన్న షేక్ అబ్దుల్ రహీం యొక్క మొక్కజొన్న పొలం వద్దకు పిలుచుకొని వెళ్ళి అక్కడ మహేంద్ర, గువ్వలరాజు మందు త్రాగుతూ గతంలో వారికి ఉన్న అక్రమ సంబందాల విషయంలో మాట్లాడుకుంటూ మాటమాట పెరిగి క్షణిక ఆవేశంతో మహేంద్ర అక్కడే ఉన్న ఐరన్ రాడ్డు తీసుకొని గువ్వలరాజు తలపై కొట్టి చెప్పినాడు. ఆతరువాత ఆ రాడ్డును దగ్గరలో ఉన్న కుందు వాగులో వేసినారు.

ఆ తరువాత గువ్వలరాజు శవాన్ని ఎవ్వరూ గుర్తుపట్ట కూడదు అనే ఉద్దేశ్యంతో, మేకల మహేంద్ర మరియు అతని స్నేహితుడైన గడివేముల గ్రామానికి చెందిన మానికింది పెద్దరాయుడుతో కలసి 24.04.2025వ తేది మరియి 26.04.2025వ తేది రెండు రోజులు వారు చేసిన నేరం గుర్తుపట్టకుండా ఉండాలని మరియు వారు చేసిన నేరం మరుగున పడాలని గువ్వలరాజు శవం వద్దకు రెండు రోజులు రాత్రిపూట వెళ్ళి శవం పై యాసిడ్ పోసి మరియు ఎములకను ఏరుకొని వాటిని అక్కడే ఉన్న రాళ్ళతో దంచి పొడి చేసి వాటి పై పెట్రోల్ పోసి కాల్చిన బూడిదను దగ్గరలో ఉన్న కుందు వాగులో వేసినారు అని కేసులో ధర్యాప్తులో తెలియడమైనది

# ముఖ్యమంత్రి చంద్రబాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు జిల్లా ఎస్పీ. విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 17)**

కర్నూలు నగరంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ కు శనివారం విచ్చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.



# సి.క్యాంపు రైతు బజార్ విస్తరణకు రూ.6 కోట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు

## - రాష్ట్ర మంత్రి టీజీ భరత్





**కర్నూలు ప్రతినిధి మే 17 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు నగరంలోని సి.క్యాంపు రైతు బజార్ ను విస్తరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.6 కోట్లు ప్రకటించారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. రైతు బజార్ లో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు బజార్ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి భరత్ తెలిపారు.



దీనిపై స్పందించిన సీఎం వెంటనే మాట్లాడుతూ రూ.6 కోట్లతో రైతుబజార్ విస్తరణ చేపడతామని ప్రకటించారని మంత్రి టీజీ భరత్ చెప్పారు. పార్కింగ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని, సంవత్సరం లోపు రైతు బజార్ విస్తరణ పనులు పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారన్నారు. ఇక్కడే అన్న క్యాంటీన్ కూడా ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారన్నారు. రైతు బజార్ విస్తరణకు నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబుకు.. మంత్రి టీజీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఓర్వకల్లు విమానాశ్రయం చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు .. మంత్రి టీజీ భరత్ ఘనంగా స్వాగతం పలికారు.

# ప్రభుత్వంపై ఫైర్ అయిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి




**బనగానపల్లె, మే 17 రిపబ్లిక్ న్యూస్** నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారురాష్ట్రం లో రాక్షస పాలన కొనసాగుతుందని, రాష్ట్ర ప్రజలను పక్కదారి పాటించేందుకు మాజీ %ఞూా% ధనుంజయ రెడ్డి, విశ్రాంత అధికారి %ూాణ% కృష్ణమోహన్ రెడ్డి అధికారుల మీద కూడా అక్రమ కేసులు నమోదు చేస్తుందని ఆయన మండిపడ్డారుఅవినీతిని ప్రోత్సహిస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్న అధికారులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు అని అన్నారున్యాయస్థానం ద్వారా తప్పకుండా తమకు న్యాయం జరుగుతుందని ధిమా వ్యక్తం చేశారు

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం

9948814188,
9985876888

ప్రకటన

ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501

డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001

బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com